


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :246 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శనివారం- 14 - మార్చి - 2026

## ఎన్టీఆర్ జిల్లాలో భారీగా అల్ప్రాజోలం పట్టివేత - విలువ రూ.47 కోట్లు!



కొండపల్లి ఐడీఏలో నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ తనిఖీలు

ఇందులో ఒక కంపెనీలో భారీగా అల్ప్రాజోలం గుర్తింపు

దాదాపు 200 కేజీల ఆల్ప్రాజోలం స్వాధీనం చేసుకుని

కంపెనీని సీజ్ చేసిన అధికారులు

అమరావతి : ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి ఐడీఏలో నార్కోటిక్ ఇంటెలిజెన్స్ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఐడీఏలోని ఒక కంపెనీలో అధికారులు భారీగా అల్ప్రాజోలంని గుర్తించారు. సుమారు 200 కేజీల ఆల్ప్రాజోలంని నార్కోటిక్ ఇంటెలిజెన్స్ స్వాధీనం చేసుకుని కంపెనీని సీజ్ చేశారు. రూ.47 కోట్లు: కొండపల్లి ఐడీఏలో కంపెనీలో లభ్యమైన అల్ప్రాజోలం విలువ దాదాపు రూ. 47 కోట్లు ఉంటుందని నార్కోటిక్ ఇంటెలిజెన్స్ అంచనా వేస్తున్నారు. మిగతా..2లో

## పార్టీ ఫిరాయింపులు... రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతబట్టి దేశమంతా నీతిసూత్రాలు చెబుతున్నారని, కానీ ఆ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం ప్రభుత్వం మరోలా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో రాహుల్ గాంధీపై, కాంగ్రెస్ పార్టీ తీరుపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఈ మేరకు రాహుల్ గాంధీకి లేఖ రాశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ చెప్పిందని గుర్తు చేశారు. అలాగే రాహుల్ గాంధీ కూడా దేశమంతా నీతిసూత్రాలు చెబుతున్నారని అన్నారు. కానీ తెలంగాణలో రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని అన్నారు. ఫిరాయింపులను ప్రోత్సహించడమే రాజ్యాంగాన్ని రక్షించడమా అని ఎద్దేవా చేశారు. ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అవకాశవాదం కోసం ఉపయోగించుకుంటున్నారని మండిపడ్డారు.

## రేవంత్ రెడ్డి బినామీ కంపెనీపై కేసులను ప్రభుత్వం తారుమారు చేసింది



2

- తెలంగాణలో శాంతిభద్రతలు దిగజారాయని ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు.
- అధికారులపై ముఖ్యమంత్రి ఒత్తిడి తెచ్చి సాక్ష్యాలను మాయం చేయించారని మండిపడ్డారు.

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బినామీ కంపెనీ కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్‌పై కేసులను ప్రభుత్వం తారుమారు చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి బినామీ వ్యాపారాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు కేటీఆర్ లేఖ రాశారు. ఈ లేఖ ప్రతులను కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, అర్జున్ రామ్ మేఘవాల్‌లకు కూడా పంపించారు.

# గ్యాస్ కొరత లేకుండా చూసే బాధ్యత మాది

- తెలంగాణ వ్యాప్తంగా అత్యవసర సేవలకు గ్యాస్ కొరత లేకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.
- కొంత కొరత ఉందని కేంద్ర ప్రభుత్వమే ప్రకటించిందన్న ఉత్తమ్..
- కేంద్రం, రాష్ట్రాలకు గైడ్ లైన్స్ ఇచ్చిందని ఆ విధంగా ముందుకెళ్తున్నామని తెలిపారు.



హైదరాబాద్, ఫిబ్రవరి 13: దేశవ్యాప్తంగా నెలకొన్న ఇంధన, గ్యాస్ సరఫరా పరిణామాలపై తెలంగాణ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది. అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరా అనేది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని గుర్తు చేస్తూ.. ప్రస్తుత పరిస్థితులపై మంత్రి ఉత్తమ్ పలు కీలక వివరాలను వెల్లడించారు. మార్కెట్‌లో కొంత మేర గ్యాస్ కొరత ఉందని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ప్రకటించిందని, దానికి అనుగుణంగా రాష్ట్రాలకు కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉత్పత్తి పెంపు: ప్రొడక్షన్‌ను పెంచామని కేంద్రం తెలిపిందని, ఈ నేపథ్యంలో మిగతా..2లో

## గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్రానిదే బాధ్యత... సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు

అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం ఉన్న నేపథ్యంలో కేంద్రం తక్షణమే స్పందించి సరఫరాను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.

మూసీ పరివాహక ప్రాంతాల్లోని నిర్వాసితులకు ప్రభుత్వం అన్ని విధాలా న్యాయం చేస్తుందని, వారిని ఇబ్బంది పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు.



ప్రస్తుతం నెలకొన్న గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ

## భయంతో ఎవరూ గ్యాస్ బుక్ చేయొద్దు దేశంలో కొరత లేదు



2

- ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్రాలకు 48వేల కిలో లీటర్ల కిరోసిన్
- కమర్షియల్ సిలిండర్ల ప్రాధాన్యతా పంపిణీ బాధ్యత రాష్ట్రాలదే
- వాణిజ్య వినియోగదారులంతా పీఎన్‌జీ కనెక్షన్లు తీసుకోవచ్చు
- భారత చమురు శాఖ కీలక ప్రకటన

ఢిల్లీ : దేశంలో ఎల్‌పీజీ వంటగ్యాస్ కొరత లేదని, భయంతో ఎవరూ గ్యాస్ బుక్ చేయొద్దని ప్రజలకు

## వారిని అంతం చేస్తున్నా ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

అమెరికా అధ్యక్షుడిగా వారిని అంతం చేస్తున్నానని ట్రంప్ వ్యాఖ్యానించారు.

అక్కడి పాలకులు 47 ఏళ్లుగా అమాయకులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు.



## ఈశాన్యంలో బీజేపీతోనే శాంతి- కాంగ్రెస్ అన్నీ స్వార్థంతో చేసుకున్న ఒప్పందాలే

- రెండు రోజుల అస్సాం పర్యటనలో ప్రధాని మోదీ
- రూ.4,570 కోట్లు విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం
- మూడు కొత్త రైలు సర్వీసులకు జెండా ఊపిన ప్రధాని



ఢిల్లీ : ఈశాన్య రాష్ట్రాల్లో శాశ్వతంగా శాంతిస్థాపనకు బీజేపీ చర్యలు చేపట్టిందని, కానీ స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ వివిధ ఒప్పందాలు చేసుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. బాంబు పేలుళ్లు, తుపాకీ కాల్పుల మోతలు గతంలో ఈశాన్య రాష్ట్రాల్లో వినిపించేవని, కానీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు వచ్చాక ఇక్కడి పరిస్థితి మారిపోయిందని ఆయన తెలిపారు. ఇప్పుడు అస్సాం రాష్ట్రం శాంతి, అభివృద్ధిలలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందన్నారు. అస్సాంలోని కోక్రఝర్ జిల్లాలో బీజేపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి గువహటి నుంచి ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. కోక్రఝర్‌లో జరిగే సభకు మోదీ వెళ్లాల్సి ఉండగా, అకస్మాత్తుగా వర్షం కురవడంతో ఆయన ప్రయాణానికి ఆటంకం కలిగింది. స్థానికుల భూములను చొరబాటుదారులకు కట్టబెట్టడం ద్వారా భారత జాతీయ భద్రతను మిగతా..2లో

## తిరుమల కొండపై కొనసాగుతున్న భక్తుల రద్దీ



తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న యాత్రికులతో తిరుమల గిరులు కిటకిటలాడుతున్నాయి. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ భక్తులతో పూర్తిగా నిండిపోవడంతో, స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించిన వివరాల ప్రకారం.. నిన్న (మార్చి 12న) మొత్తం 68,754 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మిగతా..2లో

## అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు పనుల్లో భూ సమస్య ఉంది



2

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సీడ్ యాక్సెస్ రోడ్డు పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉండవల్లి వద్ద బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న అత్యాధునిక స్టీల్ బ్రిడ్జ్ పనులను పర్యవేక్షించిన ఆయన, రాజధాని కనెక్టివిటీపై కీలక ప్రకటనలు చేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డును మంగళగిరి ప్రధాన రహదారికి అనుసంధానించే క్రమంలో ఇంకా 4.5 ఎకరాల భూమికి సంబంధించిన సమస్య పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఈ భూమిని సేకరించేందుకు ప్రభుత్వానికి చట్టపరంగా అవకాశం ఉన్నప్పటికీ, రైతులకు మరో నెల రోజుల పాటు వెసులుబాటు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 9 నాటికి రైతులు స్వచ్ఛందంగా భూసమీకరణకు ముందుకు రాకుంటే, ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## నీరుకొండలో రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్

# మంత్రివర్గ నిర్ణయాలివే

- మిషన్ శక్తి పథకం కింద ఆస్పత్రులు నిర్వహించేందుకు కేబినెట్ ఆమోదం
- విశ్వవిద్యాలయానికి నూజివీడులో 7 ఎకరాలు, పలాసలో 5 ఎకరాలు



అమరావతి : శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో 28 అంశాలపై చర్చించి ఆమోదించారు. సీఎం అధ్యక్షతన జరిగిన సమావేశంలో అమరావతి అభివృద్ధి, ఉపాధి సృష్టిపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జలవనరులు, వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, విద్యుత్ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వివరించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు భూకేటాయింపు: ఏపీఐఐసీకి చెందిన 75 వేల ఎకరాలను 22ఏ నుంచి తొలగించేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. నీరుకొండలో తెలుగు కల్చరల్ సెంటర్‌కు రూ.119 కోట్లకు పరిపాలనా ఆమోదం లభించింది. 5 ఎకరాల్లో 2 వేలమంది కూర్చునేలా ఆడిటోరియం నిర్మించాలని నిర్ణయించింది. మిషన్ శక్తి పథకం కింద ఆస్పత్రులు నిర్వహించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తిరుపతి, విజయవాడ, విశాఖలో అప్పిలేట్ కార్యాలయాల ఏర్పాటుకు ఆమోదం నందిగామలో ప్రభుత్వ భూమిని కేంద్రీయ విశ్వవిద్యాలయానికి ఇచ్చేందుకు ఆమోదం లభించింది. నూజివీడులో 7 ఎకరాలు, పలాసలో 5 ఎకరాల భూమి కేంద్రీయ విశ్వవిద్యాలయానికి ఇచ్చేందుకు ఆమోదించింది. గిరిజనులు సాగు చేసే భూములకు వంద శాతం సబ్సిడీతో డ్రిప్, 90 శాతం సబ్సిడీతో స్ప్రింకర్లు ఇచ్చేందుకు ఆమోదించింది. మిగతా..2లో

## అసౌకర్యానికి క్షమాపణలు నాణ్యమైన ఆహారం అందిస్తాం'

**చీడికాడ హాస్టల్ విద్యార్థినులకు లోకేశ్ హామీ**



2

- ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణ
- రంగంలోకి దిగిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంపై సీరియస్
- పాత సిబ్బంది మొత్తం మార్పు

అమరావతి : ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలల్లో చదివే విద్యార్థుల భోజనం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇక ఉపేక్షించేది లేదని రాష్ట్ర ప్రభుత్వం తేల్చిచెప్పింది. అనకాపల్లి జిల్లా చీడికాడలోని ప్రభుత్వ పాఠశాల, బీసీ బాలికల హాస్టల్‌లో జరిగిన నాసిరకం భోజనం, ఆహార కొరత ఘటనపై రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ ఘటన పట్ల విచారం వ్యక్తం చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆయన స్వయంగా క్షమాపణలు చెప్పారు.

మొదటి పేజి తరువాయి

## అసౌకర్యానికి క్షమాపణలు

# నాణ్యమైన ఆహారం అందిస్తాం'

ఈ ఒక్క ఘటనపై విద్యాశాఖ, బీసీ సంక్షేమ శాఖలు సంయుక్తంగా కొరడా ఝుళిపించాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కలత చెందిన లోకేశ్ , విద్యార్థినులకు క్షమాపణలు : చీడికాడ బీసీ హాస్టల్, స్కూల్లో ఆహార కొరత ఉందన్న విషయం సోషల్ మీడియా ద్వారా మంత్రి లోకేశ్ దృష్టికి వచ్చింది. దీనిపై ఆయన వెంటనే స్పందించారు. ఈ ఘటన తనను ఎంతో కలతకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను దాచిపెట్టకుండా ధైర్యంగా తన దృష్టికి తెచ్చిన విద్యార్థినులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. "అమ్మా, ఈ విషయాన్ని నాకు చెప్పినందుకు కృతజ్ఞతలు. మీరు ఎదుర్కొన్న ఈ అసౌకర్యానికి నేను మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నాను" అని ఎక్స్ లో పోస్ట్ చేశారు. అక్కడ ఉన్న తన చెల్లెమ్మలకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. వెంటనే యాక్షన్, హెచ్ఎంపై సస్పెన్షన్ వేటు : ఫిర్యాదు అందిన వెంటనే మంత్రి లోకేశ్ విచారణకు ఆదేశించారు. వాస్తవాలు తెలుసుకునేందుకు అధికారులతో ముగ్గురు సభ్యుల కమిటీని వేశారు. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా తప్పు జరిగిందని ప్రభుత్వం నిర్ధారించింది. వెంటనే నాసిరకం భోజనం సరఫరా చేసిన ఫుడ్ ఏజెన్సీని తొలగించారు. ఆ బాధ్యతను వేరే వారికి అప్పగించారు. బడిలో పర్యవేక్షణలో విఫలమైన ప్రధానోపాధ్యాయుడిని (హెచ్ఎం) తక్షణమే సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## ఎన్టీఆర్ జిల్లాలో భారీగా

## అల్ప్రాజోలం పట్టివేత - విలువ రూ.47 కోట్లు!

సుమారు 200 కేజీలకు పైగా అల్ప్రాజోలం స్వాధీనం చేసుకున్న అనంతరం కంపెనీని అధికారులు సీజ్ చేశారు. అంతేకాకుండా అదనంగా 800 కిలోల ముడి పదార్థాలు, 2,860 లీటర్ల రసాయనాలు స్వాధీనం చేసుకోవడం గమనార్హం. అదే విధంగా ఫ్యాక్టరీలో రియాక్టర్, డ్రైయర్, సెంట్రిఫ్యూజ్ వంటి ఇండస్ట్రియల్ మెషిన్లను సైతం గుర్తించారు. దీనికితోడు ఇద్దరిని అరెస్ట్ చేశారు. డ్రగ్స్ రాకెట్‌కు మాస్టర్‌మైండ్‌గా 20 ఏళ్ల అనుభవం ఉన్న కంపెనీగా అధికారులు దీన్ని గుర్తించారు. డ్రగ్ తయారీకి కెమికల్ ఫ్యాక్టరీని అద్దెకు తీసుకుని నడుపుతున్నట్లు విచారణలో వెల్లడైంది.

## అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు పనుల్లో భూ సమస్య ఉంది

రాజధాని అభివృద్ధి దృష్ట్యా రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టీల్ బ్రిడ్జి పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయని... ఈ నెలాఖరుకల్లా పనులు పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థలు హామీ ఇచ్చాయని మంత్రి తెలిపారు. బకింగ్‌హామ్ కెనాల్ కంటే ముందుగా గుంటూరు ఛానల్, కొండవీటి వాగులపై మరో రెండు స్టీల్ బ్రిడ్జిలు రానున్నాయని... ఇవి కూడా పూర్తి అయితే సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం పూర్తయినట్టేనని చెప్పారు.

## వారిని అంతం చేస్తున్నా: ఇరాన్‌కు

## మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు. అమెరికా అధ్యక్షుడిగా వారిని అంతం చేస్తున్నానని ట్రంప్ వ్యాఖ్యానించారు. మతిచెడిన నేతలకు ఈరోజు ఏం జరుగుతుందో మీరే చూస్తారని అన్నారు. ఇరాన్ నౌకాదళం ఇప్పటికే కనుమరుగయ్యిందని, ఇక వైమానిక దళం కూడా ఉండదని హెచ్చరించారు. క్షిపణులు, డ్రోన్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికే వారి నాయకులు తుడిచిపెట్టుకుపోయారని అన్నారు. అక్కడి పాలకులు 47 ఏళ్ళుగా అమాయకులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. అందుకే అగ్రరాజ్యం అధ్యక్షుడిగా వారి అంతు చూస్తున్నానని ట్రంప్ అన్నారు. ఇదిలా ఉండగా, అమెరికాకు దిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఉత్తర ఇరాక్‌లో కుప్పకూలింది. ఈ ఘటనలో నలుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం సమయంలో విమానంలో ఆరుగురు ఉన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ఘటనకు దారి తీసిన చర్యలపై దర్యాప్తు చేస్తున్నామని అమెరికా మిలిటరీ సెంట్రల్ కమాండ్ తెలిపింది.

## గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్రానిదే బాధ్యత...

## సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు

మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాల వల్ల సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో నెలకొన్న గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్రానిదే పూర్తి బాధ్యతని, అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం ఉన్న నేపథ్యంలో కేంద్రం తక్షణమే స్పందించి సరఫరాను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఈ కొరతపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని, వారు తమ బాధ్యతను విస్మరిస్తున్నారని విమర్శించారు. మూసీ నదిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విజన్ ఉందని, ఈ ప్రాజెక్టుపై ఉన్న అన్ని అనుమానాలను పీపీటీ ద్వారా నివృత్తి చేస్తామని తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని నిర్వాసితులకు ప్రభుత్వం అన్ని విధాలా న్యాయం చేస్తుందని, వారిని ఇబ్బంది పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ మనవడు తుషార్ గాంధీకి మూసీ ప్రాజెక్టుపై ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని, అందుకే ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. బీజేపీకి రాష్ట్రంలో ఒక అజెండా, దేశంలో మరో అజెండా ఉందని పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని, బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశం అనేది కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని, దీనిపై అనవసర రాద్ధాంతం చేయవద్దని సూచించారు.

## గ్యాస్ కొరత లేకుండా చూసే బాధ్యత మాది: మంత్రి ఉత్తమ్

ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కిరోసిన్ సప్లై: తెలంగాణ రాష్ట్రానికి 1740 కిలో లీటర్ల కిరోసిన్ సరఫరా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ: కమాండ్ కంట్రోల్ రూమ్

స్టేట్ లెవల్ కమిటీ: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో సివిల్ సప్లై కమిషనర్, పోలీస్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా స్థాయి కమిటీలు: ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీ, వైద్య అధికారులు ఆ+ కంపెనీ ప్రతినిధులతో కూడిన కమిటీలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయి. కమాండ్ కంట్రోల్ రూమ్: హైదరాబాద్‌లోని సివిల్ సప్లై కార్యాలయంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, సరఫరాలో అంతరాయాలను నివారిస్తున్నారు.

హోటల్స్, రెస్టారెంట్ల విజ్ఞప్తి

తమను కూడా అత్యవసర సేవల కింద గుర్తించి సిలిండర్లు సరఫరా చేయాలని హోటల్, రెస్టారెంట్ యజమానులు చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అత్యవసర సేవలకు గ్యాస్ కొరత లేకుండా చూసే పూర్తి బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని ఉత్తమ్ చెప్పారు.

## రేవంత్ రెడ్డి బినామీ కంపెనీపై కేసులను ప్రభుత్వం తారుమారు చేసింది: అమిత్ షాకు కేటీఆర్ లేఖ

తెలంగాణలో శాంతిభద్రతలు దిగజారాయని ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. కేఎల్ఎస్ఆర్ సంస్థపై కేసులు నమోదు కాగా, విచారణ వేళ ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రభుత్వం సాక్ష్యాధారాలను తారుమారు చేసిందని ఆరోపించారు. సాక్ష్యాలు పోయాయని చెప్పడం దారుణమని అన్నారు. అధికారులపై ముఖ్యమంత్రి ఒత్తిడి తెచ్చి సాక్ష్యాలను మాయం చేయించారని మండిపడ్డారు. రాష్ట్రంలో విచారణ సంస్థలు, పోలీసులను నమ్మే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోయే పరిస్థితి వచ్చిందని అన్నారు. కేఎల్ఎస్ఆర్ కంపెనీ దివాలా తీసినా రేవంత్ రెడ్డి కాంట్రాక్టులు కేటాయించడం సరికాదని అన్నారు. ఈ సంస్థపై విచారణ జరగాలని, అది నిష్పక్షపాతంగా జరగాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్ర ఏజెన్సీలు విచారణ చేయాలని సుప్రీంకోర్టు సూచించినా రాష్ట్రం పట్టించుకోలేదని అన్నారు.

## తిరుమల కొండపై కొనసాగుతున్న భక్తుల రద్దీ



అలాగే 25,569 మంది యాత్రికులు స్వామివారికి తలనీలాలు సమర్పించారు. గురువారం నాడు భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీకి రూ.3.68 కోట్ల ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం తిరుమలలో రద్దీ ఎక్కువగా ఉండటంతో వెలుపల ఉన్న క్యూలైన్లు కృష్ణా తేజ అతిథి గృహం వరకు చేరుకున్నాయి. కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోవడంతో టోకెన్లు లేని సాధారణ భక్తులకు (సర్వదర్శనం) శ్రీవారి దర్శనం కోసం సుమారు 18 నుంచి 24 గంటల వరకు సమయం పడుతోందని అధికారులు వెల్లడించారు. భక్తులు ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని తమ యాత్రను ప్రణాళిక చేసుకోవాలని సూచిస్తున్నారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో క్యూలైన్లలో ఉన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు నిరంతరం అన్నప్రసాదాలు, తాగునీరు అందిస్తున్నారు.

# నీరుకొండలో రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ - మంత్రివర్గ నిర్ణయాలివే

మొదటి పేజి తరువాయి



ఆమోదం పొందిన అజెండా అంశాలివే: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కార్యాలయ నిర్మాణానికి స్థలం, తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి 3 ఎకరాల కేటాయింపుపై నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్ విభాగంలోని ఏపీఎస్ఐఆర్డీకి 5 ఎకరాల కేటాయింపులు సహా సచివాలయం, హెచ్ఓడీ టవర్ల నిర్మాణాలకు పరిపాలనా అనుమతులు ఇచ్చింది. మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్లకు పరిపాలనా అనుమతులిచ్చిన కేబినెట్ రూ.119 కోట్ల వ్యయంతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. చిన్న పరిశ్రమలకు ఊతం: సీఆర్డీఏ నిర్ణయాలకు ఆమోదం తెలిపిన రాష్ట్ర మంత్రివర్గం రాజధాని అమరావతిలో వివిధ సంస్థలకు భూకేటాయింపుల ప్రతిపాదనల గురించి సానుకూల నిర్ణయానికి వచ్చాయి. వీటికి మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. 300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులు, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. చిన్న పరిశ్రమలకు ఊతమిస్తూ దాదాపు 17 వేల మందికి ఉపాధి లభించేలా చర్చలు జరిపింది. కేంద్రానికి ప్రతిపాదనలు: 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్లు కల్పించేలా చర్యలకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. ఎఫ్ఆర్ఏ పట్టాదారులకు రాయితీలు కల్పించే ప్రతిపాదనలను ఆమోదించింది. మిషన్ శక్తి కింద 'సఖీ నివాస్' పేరుతో పనిచేసే మహిళల కోసం క్రెచ్ సౌకర్యాలతో హాస్టళ్లు ఏర్పాటుకు కేబినెట్ ఒప్పుకుంది. తిరుపతి, విజయవాడ, విశాఖ అప్పీల్ కార్యాలయాల పరిధిపై ఓ నిర్ణయానికి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్ట గెజిట్‌లోకి పోలవరం, మార్కాపురం జిల్లాలు చేర్చే ప్రతిపాదనలను మంత్రి వర్గం ఆమోదించింది. ఈ విషయమై కేంద్రానికి ప్రతిపాదనలు పంపే అజెండాకు ఆమోదం దక్కింది. 'జల్ జీవన్ మిషన్ ద్వారా నిధుల మంజూరుకు ఆమోదం తెలిపింది. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై చర్చించి నిర్ణయం తీసుకుంది. పోలవరం ప్రాజెక్ట్ హెడ్ వర్క్స్‌లో అదనపు గ్రానైట్ కొనుగోలు, లైనింగ్ పనులకు రూ.23.47 కోట్లు, ప్యాకేజ్-64 పనులకు రూ.24.51 కోట్లు మంజూరుకు అనుమతులు ఇచ్చింది. ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్‌లో అత్యవసర మరమ్మతులకు రూ.255.89 లక్షలు నిధుల మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.' -కొలుసు పార్థసారథి, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి

సమావేశానికి రాని మంత్రులు: వివిధ కారణాల వలన ఆరుగురు మంత్రులు మంత్రివర్గ సమావేశానికి రాలేకపోతున్నామని ముందస్తు సమాచారం ఇచ్చారు. తీవ్ర అనారోగ్యం వలన మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనిత, టీజీ భరత్ గైర్హాజరు కాగా భార్య సంవత్సరీకం వల్ల ఫరూఖ్ కేబినెట్ కు రాలేకపోయారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్ల పర్యవేక్షణ వలన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ కేబినెట్ కు రాలేదు.

## ఈశాన్యంలో బీజేపీతోనే శాంతి

# కాంగ్రెస్ వి అన్నీ స్వార్థంతో చేసుకున్న ఒప్పందాలే

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలోకి నెడుతోందని మోదీ విమర్శించారు. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని శిక్షించి, ఈ దేశంలో చొరబాటుదారులకు చోటు లేదనే స్పష్టమైన సందేశాన్ని ఇవ్వాలని అసోం ప్రజలకు పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీల దుకాణం

కాంగ్రెస్ పార్టీ అనేది అబద్ధపు హామీల దుకాణమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం సమాజంలోని వివిధ వర్గాల ప్రజల మధ్య హస్తం పార్టీ చీలికలను సృష్టిస్తోందని ఆయన మండిపడ్డారు. బోడోల్యాండ్‌కు చెందిన చాలా తరాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ తప్పుడు కలల ప్రపంచంలో ఉంచి కాలయాపన చేసిందన్నారు. కేంద్రంలో, అసోంలో బీజేపీ అధికారంలోకి వచ్చాకే బోడో శాంతి ఒప్పందంపై సంతకాలు జరిగాయని ప్రధాని మోదీ గుర్తుచేశారు. దీని ద్వారా అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చామన్నారు.

### బోనస్ గిఫ్టుగా నాలుగు సూపర్ అబద్ధాలు

"కాంగ్రెస్‌కు చెందిన అబద్ధపు హామీల దుకాణంలో ప్రతీ అబద్ధపు హామీతో పాటు నాలుగు సూపర్ అబద్ధాలను బోనస్ గిఫ్టుగా ఇస్తుంటారు. ఎందుకంటే ఆ హామీలను నెరవేర్చాలనే ఉద్దేశమే కాంగ్రెస్ పార్టీకి ఉండదు. బీజేపీ అసోంలో గెలిచాకే, బోడోల్యాండ్‌లో శాంతి, వికాసం మొదలయ్యాయి. బోడో వర్గం ప్రజలు భాషను, సంస్కృతిని కాపాడుకుంటున్న తీరును తలుచుకుంటే నాకు గర్వంగా అనిపిస్తుంది. మీ ప్రేమకు నేను రుణపడిపోయాను. ఇక్కడ అభివృద్ధి పనులు చేసి ఆ రుణాన్ని తీర్చుకుంటాను. కొన్నివారాల క్రితం, బోడో సంస్కృతితో ముడిపడిన కార్యక్రమాలను చూసే అవకాశం నాకు గువాహటిలో లభించింది. 2020 అగ్రిమెంట్‌లో భాగంగా మేం ఇచ్చిన హామీలన్నీ ఒకదాని తర్వాత ఒకటిగా అమలుచేసి తీరుతాం. బోడో భాషకు ఇప్పటికే సహ అధికార భాష హోదాను ఇచ్చాం. బోడోల్యాండ్




వికాసానికి రూ.1,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ఇచ్చాం. ప్రస్తుతం కోక్రఝార్‌లో ఒక మెడికల్ కాలేజీ కూడా ఉంది. ఇళ్లకు తిరిగొచ్చిన కుమారుల తల్లులు అందరూ నాకు దీవెనలు ఇస్తున్నారు. ఆ యువకులంతా ఇప్పుడు కుటుంబాలతో సంతోషంగా, శాంతితో జీవిస్తున్నారు" అని ప్రధాని మోదీ తెలిపారు.

# భయంతో ఎవరూ గ్యాస్ బుక్ చేయొద్దు- దేశంలో కొరత లేదు

మొదటి పేజి తరువాయి

కేంద్ర ప్రభుత్వం సూచించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రజలు భయాందోళనతో వెంటవెంటనే ఎల్‌పీజీ గ్యాస్ బుకింగ్స్ చేస్తున్నారని భారత చమురు శాఖ సంయుక్త కార్యదర్శి(మార్కెటింగ్, ఆయిల్ రిఫైనరీ) సుజాత శర్మ తెలిపారు. మిడిల్ ఈస్ట్ యుద్ధం ప్రారంభం కావడానికి ముందు ప్రతిరోజు దాదాపు 55.7 లక్షల ఎల్‌పీజీ బుకింగ్స్ జరిగేవని, ఇప్పుడు వాటి సంఖ్య ఏకంగా 75.7 లక్షలు దాటిందన్నారు. ప్రజలు భయాందోళనతోనే భారీ బుకింగ్స్ చేస్తున్నారని ఈ గణాంకాలతో స్పష్టమవుతోందని ఆమె చెప్పారు. ఇంతగా ఆందోళన అక్కర్లేదని, దేశంలోని 25వేల ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లలో ఏ ఒక్కరి దగ్గరా గ్యాస్ స్టాక్ పూర్తిగా అయిపోలేదని సుజాత శర్మ స్పష్టం చేశారు. శుక్రవారం దిల్లీలో కేంద్ర మంత్రిత్వ శాఖల సంయుక్త మీడియా సమావేశంలో ఈవివరాలను ఆమె వెల్లడించారు.

### పెట్రోలు, డీజిల్‌ల తయారీలో స్వయం సమృద్ధి

"దేశంలోని అన్ని పెట్రోలు బంక్‌లకు పెట్రోలు, డీజిల్‌ల సప్లై నిలకడగానే జరుగుతోంది. అన్ని బంక్‌లలోనూ పెట్రోలు, డీజిల్ లభిస్తున్నాయి. పెట్రోలు, డీజిల్‌ల తయారీలో భారత్ స్వయం సమృద్ధిని సాధించింది. ఏటా 258 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి చమురును శుద్ధిచేసే కెపాసిటీ భారతదేశ రిఫైనరీలకు ఉంది. ప్రస్తుతం దేశంలోని అన్ని రిఫైనరీలు 100 శాతం కెపాసిటీతో పనిచేస్తున్నాయి. మన దేశ రిఫైనరీల దగ్గర తగినన్ని ముడి చమురు నిల్వలు కూడా ఉన్నాయి. అందుకే పెట్రోల్, డీజిల్ సప్లైలో ఇబ్బంది ఏర్పడదు. మార్చి 5 నుంచి డొమెస్టిక్ ఎల్‌పీజీ ఉత్పత్తిని 30 శాతం పెంచాం. ప్రజల ఇళ్లకు వంటగ్యాస్ సప్లైలో అవాంతరం లేకుండా చూసేందుకే ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకుంది" అని భారత చమురు శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ పేర్కొన్నారు.

వాణిజ్య వినియోగదారులంతా పీఎన్‌జీ కనెక్షన్ తీసుకోవచ్చు!

"అయితే ఇప్పటికీ ఎల్‌పీజీ పరిస్థితి అనేది భారత ప్రభుత్వానికి ఆందోళనకర అంశంగానే ఉంది. దేశంలోని గృహాలకు పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ), కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ) సప్లై అంతరాయం లేకుండా జరుగుతోంది. ప్రస్తుతం భారత్‌లో 1.5 కోట్ల పీఎన్‌జీ డొమెస్టిక్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రధాన నగరాల్లోని సింహభాగం వాణిజ్య వినియోగదారులకు ఎల్‌పీజీ కనెక్షన్లే ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితి కారణంగా వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ఇబ్బందుల తొలగింపునకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతోంది. ఇలాంటి వాణిజ్య వినియోగదారులంతా ప్రత్యామ్నాయంగా పీఎన్‌జీ కనెక్షన్‌ను తీసుకోవచ్చు. ఇందుకోసం వారు ఆ నగరంలోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ప్రొవైడర్లు లేదా డీలర్లను సంప్రదించాలి. తద్వారా ఎల్‌పీజీ సప్లైలపై కొంత ఒత్తిడి తగ్గుతుంది" అని సుజాత శర్మ సూచించారు.

రాష్ట్రాలకు అదనపు కిరోసిన్ : కమర్షియల్ సిలిండర్ల పంపిణీ బాధ్యత

"కమర్షియల్ వంటగ్యాస్ సిలిండర్లను ప్రాధాన్యతా క్రమంలో పంపిణీ చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాం. సరైన కస్టమర్లకు సకాలంలో సిలిండర్లు చేరేందుకు అనుగుణంగా ప్రాధాన్యతా మార్గదర్శకాలను రూపొందించాలని మేం రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం. ప్రస్తుత ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్రాలకు అదనంగా 48వేల కిలో లీటర్ల కిరోసిన్‌ను మంజూరు చేశాం. మూడు నెలలకోసారి ప్రజలకు పంపిణీ చేసేందుకు రాష్ట్రాలకు మంజూరు చేసే 1 లక్ష కిలో లీటర్ల కిరోసిన్ కోటాకు అదనంగా ఈ కేటాయింపు జరిగింది. ఇంధన నిల్వలపై ప్రచారమయ్యే వదంతులను నమ్మొద్దని మేం ప్రజలను కోరుతున్నాం. భయంతో గ్యాస్ బుకింగ్స్ చేయొద్దు" అని సుజాత శర్మ సూచించారు.

## నెలాఖరుకు లక్ష ఇందిరమ్మ ఇళ్లు పూర్తి

# మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



రాష్ట్రంలోని నిరుపేదలందరికీ సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కామేపల్లి మండలంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి పర్యటించిన ఆయన సుమారు 12.48 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు, పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.

### అభివృద్ధి పనుల హోరు..

మండల వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మంత్రి పలు బీటీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. జాస్తిపల్లి నుంచి కెప్టెన్ బంజర వరకు రూ. 3.15 కోట్లతో చేపట్టే పనులతో పాటు, లాల్యతండ నుంచి జగన్నాథ తండా వరకు రూ. 3.33 కోట్లు, ఊటుకూరులో ముత్యాలంపాడు గుడి నుంచి శ్మశాన వాటిక వరకు రూ. 1.80 కోట్లు, తాళ్లగూడెం పరిధిలో టేకుల తండా, పింజరి మడుగు మీదుగా డోర్నకల్ రోడ్డు వరకు రూ. 4.20 కోట్లతో నిర్మించనున్న రహదారులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు.

### గత ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజం..

ముచ్చర్ల, పింజరమడుగు గ్రామాల్లో గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించిన అనంతరం మంత్రి సభలో మాట్లాడారు. గత పాలకుల పదేళ్ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇళ్లు కూడా నిర్మించలేకపోయారని ఆయన విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలను ఊరించి మోసం చేశారని మండిపడ్డారు. వైఎస్సార్ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను అవహేళన చేసిన వారు, తాము అధికారంలో ఉండి కనీసం ఇళ్లు పూర్తి చేయలేకపోయారని ధ్వజమెత్తారు.

### ఏప్రిల్‌లో రెండో విడత..

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని మంత్రి పొంగులేటి తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన పనులు సాగుతున్నాయని, మార్చి చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లను పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేస్తామని ప్రకటించారు. వచ్చే ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చి తీరుతామని భరోసా ఇచ్చారు.

### సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష..

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. ముఖ్యంగా పేదింటి మహిళల కష్టాలను గుర్తించి సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఊటుకూరులో జరుగుతున్న అభివృద్ధి పనులను వర్షాకాలం లోపే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడంతో పాటు, స్థానిక ఎమ్మెల్యే కోరిన మరిన్ని రహదారి పనులను ఏప్రిల్‌లో మంజూరు చేస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు.

## జాతరకు విరాళం అందజేత



విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పట్టణ గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ బలుసులమ్మ అమ్మవారి జాతర సందర్భంగా ఎన్ ఎస్ ఆర్ సీ ఫుడ్స్ అధినేత, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు లక్ష వెయ్యినూట పదహారులు, గ్రీన్ ఏషియా ఇంపెక్స్ లిమిటెడ్ అధినేత పసుపులేటి వెంకట రామారావు రెండు లక్షల రూపాయలు విరాళాన్ని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు అందజేశారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు






విజేత,రాయికోడ్ : సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు మోట్లకుంట సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ వద్ద,బస్ డిపో దగ్గర శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రంను సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చైతన్య కిరణ్,బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు చేవెళ్ల విఠల్, వరం వైస్ ఛైర్మన్ బలమ్మోళ్ల తుకారం,మండల నాయకులు,పెద్దల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండలు మండుతున్న వేళా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన మోట్లకుంట సంగమేశ్వర్ ను అభినందించారు.

## శివార్ వెంకటాపూర్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ ఎంపీ.యుపి.ఎస్.పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం,నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల అందరినీఆకట్టుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిరెడ్డి నేతృత్వంలో స్వయంపాలన దినోత్సవం లో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కలెక్టర్ గా సి.హెచ్ .ఇందు డీఈవోగా. సి.హెచ్.కనక లక్ష్మి ఎంఈఓ గా బి. లాస్య ప్రధానోపాధ్యాయురాలుగా కె.కారుణ్య, ఉపాధ్యాయులుగా వర్షిని ఝాన్సీ మైథిలి శ్రావణి కావ్య మనోజు కార్తీక్ అనిల్ రాఘవేందర్ భాస్కర్ హారిక అక్షయ చక్కని ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కూచిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని జీవిత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరం శ్రమిస్తే తప్పకుండా విజయాన్ని అందుకోగలరు అని విద్యార్థులు ఉన్నతంగా చదివి పై స్థాయికి ఎదగాలని సూచించారు.అలాగే తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కొత్త నరసింహారెడ్డి,తుమ్మ కుమార్, మధు,ముత్తయ్య ,సృజన,పద్మజ, రమ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గాజులగూడెంలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం



విజేత,పాపన్నపేట : పాపన్నపేట మండలం గాజుల గూడెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. డీఈవోగా మనోజ్ కుమార్, ఎంఈవో గా ప్రణవి, ప్రధానోపాధ్యాయురాలు గా చందన, పీఈటీలుగా చరణ్, శ్రీకర్, ఉపాధ్యాయులుగా అర్మాన్ ఆహిల్, శ్రావణి,నవ్యత, అశ్విత, అల్ఫియా,దృతిక, అనోన్య, ఉపాధ్యాయులు గా బాధ్యతలు నిర్వహించారు . ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిసిరి , రవీందర్, వేణుగోపాల్ వర్మ, సాయిలుచారి, పర్యవేక్షించారు.

## ఉచితంగా 10వ విద్యార్థులకు పరీక్ష ప్యాడులు అందించిన వంగూరి శివకుమార్



విజేత, ఇబ్రహీంపట్నం :- గ్రామంలో 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడులు ఉచితంగా శివశేఖర్ యాదవ్ అందించారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల సర్కిల్ కొంగరకలాన్ వార్డ్ పరిధిలోని రాందాస్ పల్లిలో బిఆర్ఎస్ పార్టీ ఆదిభట్ల మున్సిపాలిటీ యూత్ వైస్ ప్రెసిడెంట్ వంగూరి శివశేఖర్ యాదవ్ గ్రామంలో 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడులు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్క విద్యార్థి కూడా పదవ తరగతి పరీక్షలు బాగా రాసి మన గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు.

# సనాతనధర్మ పరిరక్షణకే జాతర నిర్వహణ

### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : సనాతన ధర్మ పరిరక్షణ కోసమే శ్రీ బలుసులమ్మ అమ్మవారి జాతరను వైభవోపేతంగా నిర్వహిస్తున్నామని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ బలుసులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని ఆలయ అర్చకులు గురువారం శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సతీ సమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే సొంత నిధులు, దాతల సహకారంతో 50 గ్రాములు, మారిశెట్టి పోతురాజు 15 గ్రాములు,ఎన్ మణికంఠ 10 గ్రాములు మొత్తం 75 గ్రాముల తో శ్రీ చక్ర సహిత బంగారు కంటాభరణం చేయించిన అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రజలందరి క్షేమం, శాంతి,సౌభాగ్యాల కోసం, సనాతన ధర్మ పరిరక్షణ లక్ష్యం గా అమ్మవారి జాతరను వైభవోపేతంగా నిర్వహిస్తు న్నామని అన్నారు. అన్ని మతాలకు చెందిన ప్రజలు ఈ జాతరలో భాగస్వాములు కావాలని కోరారు. తాను అన్ని మతాలను గౌరవిస్తానని, హిందూ సంప్రదాయాలను పాటిస్తానని చెప్పారు. 2014లో జాతర నిర్వహించా మని 12 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు జాతర నిర్వహించే మహాభాగ్యం తనకు కలిగిందంటూ ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోనీ ప్రతి కుటుంబం సుసంపన్నంగా, క్షేమంగా ఉండటానికి ప్రతి ఐదు సంవత్సరాలకు బలుసులమ్మవారి జాతర జరిగే విధంగా కృషి చేయాలన్నారు. అత్యున్నత సంప్రదాయాలకు పుట్టినిల్లయిన భారత దేశంలో జాతర అనేది ఒక గొప్ప ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగించే మహా ఉత్సవం అని అన్నారు.అమ్మవారి కృపతో ప్రతి మనిషి ఆధ్యాత్మిక, ధార్మిక ప్రవృత్తితో జీవించాలని కోరారు. జాతర నిర్వహిస్తున్నామని ప్రకటించగానే ఎంతోమంది అమ్మవారి భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ప్రకటించడం అభినందనీయమన్నారు. ఆర్థిక స్తోమత లేని వారు ఉత్సవాల నిర్వహణలో సేవలు అందించడం ద్వారా అమ్మవారి ఆశీస్సులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి చంద్రశేఖర్, ఆలయ ఉత్సవాల నిర్వహకుడు అంజిబాబు, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, డి.ఎస్.పి విశ్వనాధ్,బొలిశెట్టి రాజేష్, మారిశెట్టి పోతురాజు కుటుంబ సభ్యులు, తోటరాజా, ఈతకోట తాతాజీ,పాలూరి వెంకటేశ్వరరావు, వర్తనపల్లి కాశి, చాపల రమేష్, మద్దాల మణికుమార్,పైబోయిన వైదేహి, గొర్రెల శ్రీధర్ దంపతులు, పుల్లా బాబి, రుద్రా రమేష్, నల్లగంచి రాంబాబు, ఘట్టం సింధు,దేతిన గిరిధర్, పసల కొండబాబు, గట్టెం నాని,, బైన పాలపు ముఖేష్, అడ్డగర్ల సురేష్, పసుమర్తి రామ లక్ష్మణ్ పట్నాల రాంపండు, వాడపల్లి సుబ్బరాజు, మలపాక చిట్టి, ఆకాశపు స్వామి, సింగం సుబ్బారావు, కూటమి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు ప్రభుత్వ అధికారులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అస్తమించిన ఎర్ర సూర్యుడు



ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు ఇక లేరు.

నిస్వార్థ రాజకీయాలకు నిలువుటద్దం, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడు.





విజేత, ఇబ్రహీంపట్నం :- ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు (91) కన్నుమూశారు. శుక్రవారం ఉదయం నిద్రలో నుండి లేచిన ఆయన మొఖం కడుక్కున్న పిదప నలతగా ఉందని మళ్లీ పడుకుని గుండెపోటుతో నిద్రలోనే కన్నుమూశారు. గత జూలై నెలలో ఆయన భార్య ముత్యాలమ్మ మరణించారు. 1989 నుండి 1999 వరకు సిపియం పార్టీ నుండి దశాబ్దకాలం పాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా ఆయన ప్రజలకు సేవలందించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆయన చిన్న కుమారుడు కొండిగారి త్రిలోక్ కుమార్ ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్ గా బిఆర్ఎస్ పార్టీ నుండి విజయం సాధించారు. మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన ఆయన కుమారులు కిరణ్, త్రిలోక్ కుటుంబాలతో కలిసి ఆయన ఇబ్రహీంపట్నం బృందావన్ కాలనీలో నివసిస్తున్నారు. ముగ్గురు కుమారులలో పెద్ద కుమారుడు అరుణ్ కుమార్ అనారోగ్యంతో కొంతకాలంక్రితం మృతిచెందారు. సంతాపం తెలిపిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్. నిజాయితీకి నిలువుటద్దంలా ప్రజలకు నిస్వార్థ సేవలందించిన కొండిగారి రాములు ఆకస్మిక మృతి పట్ల మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్ర ధిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. అణగారినవర్గాల అభ్యున్నతికి తపించిన అభ్యుదయవాదిని కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. వారి కుటుంబానికి అండగా నిలబడతామని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి తదితరులు కొండిగారి రాములు మరణంపట్ల తీవ్ర సంతాపం తెలియజేశారు.

**కొండిగారి రాములు మృతి తీరని లోటు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు మృతి పట్ల ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సంతాపం తెలిపారు. ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు మృతి చెందడం పట్ల ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "కమ్యూనిస్ట్ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నిజమైన ప్రజానాయకుడు కొండిగారి రాములు. రెండు పర్యాయాలు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా పనిచేసి సాధారణ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి నిస్వార్థంగా సేవలందించిన రాములు, ప్రజల మధ్యే జీవించి, ప్రజల కోసం పోరాడిన నాయకుడిగా ఆయన పేరు ఇబ్రహీంపట్నం ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది" అని పేర్కొన్నారు. వారి మరణం ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి తీరని లోటని పేర్కొంటూ, ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన ఎ యకుడిని కోల్పోవడం చాలా బాధాకరమని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "ప్రజాసేవను తన జీవన మార్గంగా తీసుకున్న కొండిగారి రాములు సేవలు, ఆయన చూపిన మార్గం ఎప్పటికీ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తాయి" అని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మైపాల్, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, కప్పరి చందు, ఇందూరి శ్రీను, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఆనంద్ కుమార్, మంకాల దాసు, రాందాస్, చెనమోని యాదగిరి, జైపాల్ రెడ్డి, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు







విజేత నిజాంసాగర్ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలవ్వాలంటే సర్పంచ్‌ల నుంచి మండల నాయకుల వరకు ప్రతి ఒక్కరూ స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు రానున్న రాష్ట్ర బడ్జెట్‌లో పంచాయతీలు, మున్సిపాలిటీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ రంగాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు అనంతరం జుక్కల్ మండల కేంద్రంలో మరియు ఎడిగి గ్రామంలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే పరిశీలించి, పనులు నాణ్యతగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.తదుపరి పెద్ద గుల్ల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు

## గొల్లపల్లి - చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక అఖిల పక్ష పోరాట సమితి నిరసన దీక్ష

### దండే విజయుడు టి ర్ పి వనపర్తి జిల్లా అధ్యక్షుడు






విజేత :ఏదుల : గొల్లపల్లి- చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక అఖిల పక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో 75వ రోజులుగా చేపడుతున్న దిక్ష శిబిరం దగ్గరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ టి ర్ పి (తీన్మార్ మల్లన్న పార్టీ) జిల్లా అధ్యక్షుడు దండే విజయుడు మరియు జిల్లా బృందం సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ఆదేశాలతోనే ఇక్కడికి రావడం జరిగింది అని రైతులకు అవసరమైన చోట రైతులు కోరుకున్న చోట ప్రాజెక్టులు కట్టకుండా రైతులకు అవసరం లేని చోట పక్కలే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఏదుల రిజర్వాయర్ ఉండగా మళ్ళీ 50 అడుగుల దూరంలో కె ల్ ఐ లో భాగం అని మళ్ళీ గొల్లపల్లి-చీర్కపల్లి రిజర్వాయర్ ఎవరి ప్రయోజనాల కోసం అని ప్రశ్నించారు. రైతుల పైన చిత్త శుద్ధి ఉంటే రైతులకు నష్టం కలగకుండా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు మరియు కాలువలు పూర్తి చేసి కాలువలను శుభ్రం చేస్తే మేలు జరుగుతుంది కానీ అది చేతకాని పాలకులు వల్ల స్వార్థ ప్రయోజనాలు మరియు కమీషన్ ల కోసం ప్రాజెక్టులు పెట్టి చిన్న, సన్నకారు రైతుల (ఎస్సీ ఎస్టీ బీసీ) భూముల జోలికి వస్తే తాట తీస్తాం అని హెచ్చరించారు.త్వరలో టి ర్ పి పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న గారు కూడా వస్తారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు దొడ్ల రాములు, రమేష్ యాదవ్, సునీల్ కుమార్, నాయకులు అబ్దుల్ మహమూద్,జి రాములు, జిమ్మి శేషయ్య, నితీష్ ,జెట్టి కృష్ణయ్య, స్వామి, వెంకట్, శ్రీనివాస్, డేవిడ్,గోవింద్ నాయుడు, కళ్యాణ్,కిష్టరాజు, దర్గయ్య,దస్తాయ్య తదితరులు పాల్గొన్నారు



## పేద ప్రజల హక్కుల కోసం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు కృషి

### సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి.

### కొండిగారి రాములుకు సిపిఐ పార్టీ నాయకులు పుష్పాంజలి.

విజేత, ఇబ్రహీంపట్నం :- ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములుకు సిపిఐ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ... కొండిగారి రాములు ప్రజల కోసం నిరంతరం పోరాడిన ప్రజానాయకుడని, ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని పేర్కొన్నారు. సామాజిక న్యాయం పేద ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన కృషి యువతకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య నాయకులు, కావలి నర్సింహా ఓరుగంటి యాదయ్య, పానుగంటి పర్వతాలు పుస్తకాల నర్సింగరావు, ఈ రామకృష్ణ, పోచమోని నీలమ్మ, రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి, బాలరాజు, మండల కార్యదర్శి కావలి సురేష్, సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి, జైపాల్ రెడ్డి, సక్రు నాయక్, ఎస్ మల్లేష్, నరసింహ, నర్ల శ్రీశైలం, బాలయ్య, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఆయనకు తమ ఘన నివాళులు అర్పించారు.

# వేసవిలో ఆర్టీసీ ప్రయాణికులకు చల్లని కబురు

సత్తుపల్లి--హైదరాబాద్ మధ్య పెరిగిన బస్సు సౌకర్యాలు.

**విజేత, సత్తుపల్లి :** వేసవి కాలంలో ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని సత్తుపల్లి ఆర్టీసీ డిపో నుండి హైదరాబాద్‌కు అదనపు బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తెలిపారు. సత్తుపల్లి--హైదరాబాద్ మార్గంలో ప్రతిరోజు 6 ఏసీ బస్సులు, 17 సూపర్ లగ్జరీ బస్సులు నడుస్తున్నాయని ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. వేసవిలో ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించేందుకు ప్రత్యేకంగా ఏసీ బస్సులను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. సత్తుపల్లి నుండి హైదరాబాద్‌కు ఉదయం 7.45, 9.15, 10.00 గంటలకు బీహెచ్ఈఎల్ వరకు ఏసీ బస్సులు బయలుదేరుతాయి. అలాగే రాత్రి 9.00, 9.45, 10.30 గంటలకు కూడా బీహెచ్ఈఎల్‌కు ఏసీ బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. హైదరాబాద్‌లోని బీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లికి ఉదయం 8.00, 9.00, 10.00 గంటలకు, రాత్రి 9.00, 10.00, 11.00 గంటలకు ఏసీ బస్సులు నడుస్తాయని వెల్లడించారు. ఇక సూపర్ లగ్జరీ బస్సులు కూడా రోజంతా వివిధ సమయాల్లో ఎంజీబీఎస్, బీహెచ్ఈఎల్, జీడిమెట్ల, ఈసీఐఎల్, గచ్చిబౌలి వంటి ప్రాంతాలకు నడుస్తున్నాయని తెలిపారు.



తెల్లవారుజామున నుంచి రాత్రి వరకు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా సుమారు 17 సూపర్ లగ్జరీ బస్సులు సత్తుపల్లి నుండి హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి వస్తున్నాయని చెప్పారు. అదేవిధంగా సత్తుపల్లి నుండి తిరుపతికి మధ్యాహ్నం 3 గంటలకు, తిరుపతి నుండి సత్తుపల్లికి కూడా మధ్యాహ్నం 3 గంటలకు సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం ఉందని వివరించారు. సత్తుపల్లి డిపో పరిధిలోని




ప్రయాణికులందరూ ఆర్టీసీ అందిస్తున్న ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ కోరారు.

## పది పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు బెస్ట్ విషెస్

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** నేటి నుండి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా, ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాయాలని సూచించారు. పరీక్షలకు ముందు సరైన ప్రణాళికతో చదవడం, సమయపాలన పాటించడం చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఇప్పటివరకు చేసిన చదువుపై నమ్మకం ఉంచి ప్రశాంతంగా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ వారికి అనుకూలమైన వాతావరణం కల్పించాలని కోరారు. జిల్లా యంత్రాంగం పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 21 పరీక్షా కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించామని, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా పరీక్షలు రాయనున్న ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.10 వతరగతి పట్టా విద్యార్థుల జీవితానికి తొలి పట్టా అని పేర్కొన్నారు.

## కోటగుళ్లలో గణపురం ఎస్ఐ అశోక్ పూజలు





**విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఇటీవల గణపురం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన బౌరగల అశోక్ శుక్రవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## టీఎస్--మెసా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందుకు జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం





**విజేత ఖమ్మం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (టి ఎస్ -మెస ) ఆధ్వర్యంలో ఈ నెల 15న ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ని టీఎస్-మెసా ప్రతినిధులు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఎం.డి. ముజాహిద్ , టీఎస్-మెసా ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎం.డి. అస్లాం ఖాన్ , జిల్లా ముఖ్య కార్యదర్శి సయ్యద్ ఏ. జిలాని కలెక్టర్ ని కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్-మెసా అసోసియేట్ ప్రెసిడెంట్ యాకూబ్ పాషా , వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. హసీనా బేగం , మైనారిటీ ఎంప్లాయీస్ సభ్యులు ఫాతిమా, సమీరా , ముజీబ్, నన్నే సాహెబ్, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## నవచైతన్య సేవలు ప్రశంసనీయం ఎంఈఓ నక్క రాజేశ్వరరావు




**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణానికి చెందిన నవచైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) నక్క రాజేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం సత్తుపల్లి పట్టణ పరిధిలోని ఓల్డ్ యూపీఎస్ పాఠశాల మరియు కొత్త కొమ్మేపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో నవచైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నక్క రాజేశ్వరరావు చేతుల మీదుగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లు, షార్ప్‌నర్లు అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యా మరియు వైద్య రంగాల్లో సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో నవచైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని తెలిపారు. పేద విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి తోడ్పడటం గొప్ప విషయం అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచడమే కాకుండా వారికి ప్రోత్సాహాన్ని కూడా అందిస్తాయని పేర్కొన్నారు. సంస్థ అధ్యక్షుడు గాదె నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట కిరణ్ మాట్లాడుతూ కల్లూరు మండలం పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన నున్న నరేష్--లావణ్య దంపతుల చిన్నారులు తక్షిత్ రామ్, చరణ శ్రీల జన్మదినం సందర్భంగా రూ.12 వేల విలువైన విద్యా సామాగ్రిని అందజేసినట్లు తెలిపారు. ఆ సామాగ్రిని రెండు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ శైల కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం మాత్రమే కాకుండా స్వచ్ఛంద సంస్థలు కూడా పలు రకాల సహాయ సహకారాలు అందిస్తున్నాయని అన్నారు. విద్యార్థులు అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం ఇటీవల నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీల్లో ఏడు బహుమతులు సాధించిన పాఠశాల విద్యార్థులను నవచైతన్య సంస్థ ఆధ్వర్యంలో శాలువాలతో అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి శ్రీనివాసరెడ్డి, నజీర్ పాషా, ఉపాధ్యాయులు నరేష్, రాణికుమారి, సరిత, సంస్థ డైరెక్టర్లు సురేంద్ర సింగ్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ 22వ విడత నిధుల విడుదల -- రైతులకు అండగా మోదీ ప్రభుత్వం

రైతు భరోసా పేరుతో మోసం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

నిరుడు శేఖర్ ముదిరాజ్



**విజేత రాజేంద్రనగర్ :** దేశంలోని రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు రైతులకు అండగా నిలుస్తూ పీఎం కిసాన్ పథకం ద్వారా 22వ విడత నిధులను నేడు విడుదల చేయడం రైతులకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు.పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి సంవత్సరం రైతులకు ఆర్థిక సహాయం అందిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ పథకం వల్ల దేశంలోని కోట్లాది మంది రైతు కుటుంబాలు లాభపడుతున్నాయని ఆయన అన్నారు.ఇక తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శేఖర్ ముదిరాజ్ విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులకు పెద్ద పెద్ద హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. రైతులకు ఇవ్వాల్సిన సహాయం ఇప్పటికీ అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయని శేఖర్ ముదిరాజ్ తెలిపారు. రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## "మిస్ యు అమ్మా -కన్నీటి నివాళులు "

మున్నూరు కాపు కుల బంధువుల తరపున శెట్టి రంగారావు



**విజేత ఖమ్మం ప్రతినిధి :** పొదిలి రవి కుమార్ మాతృమూర్తి విజయలక్ష్మీ, గత 20 రోజులుగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ పరమపదించారు అనే వార్త ఎంతో విచారకరం. వారి మరణానికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ మున్నూరు కాపు కుల బంధువుల తరపున కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. ఈ దుఃఖాన్ని భరించే శక్తిని భగవంతుడు వారి కుటుంబానికి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము. మిస్ యు అమ్మ-కన్నీటి నివాళులు. మృతదేహాన్ని ముదిగొండ మండలం ఖానాపురం గ్రామానికి తీసుకువెళుతున్నారు. నేడు ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు నిర్వహించ బడతాయి.ఓం శాంతి.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు







**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి ఆశలు కల్పించారు జుక్కల్ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు కూడా ఇవ్వకుండా మోసం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు అయితే ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని నిజంగా అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం చేసే దిశగా పనిచేస్తుందని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజంగా ఇల్లు అవసరమైన పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇల్లు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు రంజాన్ తోఫా అందజేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని..పేద ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రంజాన్ తోఫా అందజేస్తున్నారని అందులో భాగంగా ఈరోజు పేద ముస్లిం కుటుంబాలకు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రంజాన్ తోఫా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు..

## శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేసిన ప్రిన్సిపాల్



**విజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. జిల్లా కలెక్టర్ గా శివాని, డీఈవో సునయన, ఎంఈఓ హర్షిత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులుగా శ్రీనాథ్, ఉపాధ్యాయులుగా యశస్వి, నిహారిక, రేహమాన్, వర్షిని పాటిల్, ఆదర్శ్, సుమయ, కీర్తన, దీక్షిత, భవ్యశ్రీ, దీక్షిత, సోఫియాన్, మనోజ్, దీపక్ గౌడ్, వేణు సాగర్ తోపాటు 57 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. దీనితో పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది. బోధనలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**విజేత,తరిగొప్పుల :** స్వయం పరిపాలన వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని హన్మంతాపూర్ గ్రామ సర్పంచ్ పండుగ జ్యోతి రమేష్ అన్నారు.శుక్రవారం నర్మెట్ట మండలంలోని హన్మంతాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాద్యాయులు దూడల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించడం వల్ల విద్యార్థులు ఉపాధ్యాయునిగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడంవల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, వారు ఉపాధ్యాయులుగా ఒక్కరోజు వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు.పలువురు విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచారని, పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు స్వీయ క్రమశిక్షణ ఉపాధ్యాయ బాధ్యతలు పెంపొంది నేటి బాలలే రేపటి పౌరులుగా జ్ఞానం పొందుతారన్నారు.ఈకార్యక్రమంలో స్వయం పరిపాలనలో డీఈవోగా పి.జాస్మిన్, హెచ్ యం గా ఈ. హర్షిత, పిఈటీ గా ఈశ్వర్ అటెండర్ గా ఎం. మోక్షిత్ ఉపాధ్యాయులుగా భవిష్య, ఆర్. మనోజ్,జస్వికా ప్రణతి, విగ్నేష్, జష్యంత్,తెజశ్వీణి, ఆరాధ్య వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ దూసరి కీర్తన ఉప సర్పంచ్ మూల కిరణ్ ఉపాధ్యాయులు పీ. విద్యావతి, టి. ఆరోగ్య మా అంగన్వాడి టీచర్స్ మమత, సంధ్యారాణి ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోడపత్రికలను ఆవిష్కరించిన సర్పంచ్





**విజేత పరకాల :** అడ్మిషన్ క్యాంపెనియన్లో భాగంగా రంగయ్యపల్లీ గ్రామపంచాయతీ సర్పంచ్ మోహన్ రావు మరియు చిట్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తౌటం లక్ష్మి ని కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాల లో గల వసతులు, కోర్సులు, మరియు ఇతర సౌకర్యాల గురించి సర్పంచ్ కి గ్రామ సభ్యులకు వివరించడం జరిగింది, నూతన భవన ప్రారంభోత్సవం కూడా త్వరలోనే జరుగుతుందని తెలియజేయడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి అడ్మిషన్స్ కూడా ఇప్పిస్తామని హామీ ఇచ్చారు త్వరలో ఒక అవగాహన సమావేశం కూడా నిర్వహిస్తామని తెలిపారు. అందులో భాగంగా కళాశాలకు చెందిన వాల్ పోస్టర్స్ సర్పంచ్ చేతుల మీదుగా రంగయ్యపల్లీ గ్రామ సభ్యులు, చిట్యాల గ్రామ సభ్యులు సమక్షంలో ఆవిష్కరించినారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులను కలిసి కళాశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఏ శ్రీనివాసరెడ్డి, ఆర్ ఈశ్వరయ్య, డాక్టర్ జి రాజేశ్వర్ కుమార్, డాక్టర్ డి సంజయ్ కుమార్, పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న పారిశుద్ధ్య కార్మికురాలు



**విజేత బెల్లంపల్లి :** తాండూరు మండలం గోపాల్ నగర్ కు చెందిన గాజుల లక్ష్మి బంగారం చెవికమ్మ పడిపోయింది. ఉదయం పంచాయతీ కార్మికురాలు ఇప్ప ఎల్లమ్మ విధులు నిర్వహిస్తుండగా రోడ్డుపై బంగారం చెవికమ్మ దొరకడంతో పంచాయతీ కారోబార్ సంపత్ కు చెప్పడంతో గాజుల లక్ష్మికి పంచాయతీ కార్యాలయం వద్ద అందజేశారు. నిజాయితీ చాటుకున్న ఇప్ప ఎల్లమ్మ ను గ్రామస్తులు అభినందించారు.

## 99 రోజుల పట్టణ పరిశుభ్రత ప్రణాళికలో భాగంగా 30వ వార్డులో ఎమ్మెల్యే పర్యటన



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి, పట్టణం 99 రోజుల పట్టణ పరిశుభ్రత ప్రణాళికలో భాగంగా ఈరోజు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పట్టణంలోని 30వ వార్డులో పర్యటించారు. వార్డులోని పలు సమస్యలను పరిశీలించి, డ్రైనేజ్ మరియు పారిశుధ్య సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజ్ వ్యవస్థను శుభ్రపరిచే పనులను ప్రారంభించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డులో పారిశుధ్యాన్ని మెరుగుపర్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అలాగే 99 రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో పరిశుభ్రత అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి రమేష్ బాబు, సంబంధిత వార్డు కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## పరకాల పట్టణ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

### ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలి






**విజేత/పరకాల :** పరకాల మున్సిపాలిటీ సాధారణ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల పట్టణ కేంద్రంలోని పరకాల మున్సిపాలిటీ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ అధ్యక్షతన నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పరకాల పట్టణ అభివృద్ధికి మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని, పట్టణ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పట్టణ ప్రజల సమస్యలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే తాగునీరు, పారిశుధ్యం, తదితరా అంశాలపై చర్చించారు. పట్టణ కేంద్రంలో పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

## కొండగట్టు ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలి



**విజేత చొప్పదండి :** కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రివర్యులు బండ సంజయ్ కుమార్ తలపెట్టిన కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు శనివారం ఉదయం ఏడు గంటలకు కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం నుండి పాదయాత్ర ద్వారా కొండగట్టుకు బయలుదేరుతాడు సాయంత్రం ఐదు గంటలకు కొండగట్టు అంజన్న స్వామికి మొక్కులు అప్పజెప్తాడు కావున ఆశీర్వాద యాత్రకు పార్టీ నాయకులు అభిమానులు ప్రజా ప్రతినిధులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని కోరారు

## అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి సభను విజయవంతం చేయాలి

### కాసిపేట మండలం సోమగూడెం అండర్ బ్రిడ్జ్ వద్ద వాల్ పోస్టర్లు విడుదల



**విజేత బెల్లంపల్లి :** ఎంసీపీఐయు పార్టీ నాయకులు వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ, కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తన ఆరున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఎలాంటి శక్తులకు లొంగకుండా రాజకీయాలకు విలువలు అద్దిన దురంధరుడని పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం పోరాడిన ఆయనను శత్రువులు హత్యాయత్నాలు చేసినా చావుకు తలవంచని మృత్యుంజయుడిగా నిలిచారని అన్నారు. ప్రజా సమస్యలపై చట్టసభలో గళమెత్తిన అసెంబ్లీ టైగర్‌గా తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని పొందిన నిస్వార్థ ప్రజాసేవకుడని కొనియాడారు. 1926 మే 12న నేటి సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలం ఏపూరు గ్రామంలో మద్దికాయల రామయ్య, అనంతలక్ష్మి దంపతులకు మొదటి సంతానంగా జన్మించిన ఓంకార్, ఏపూరులో నాలుగో తరగతి వరకు మాత్రమే చదువుకున్నారని తెలిపారు. నాటి రాజకీయ, సామాజిక పరిస్థితులు ఆయనను తిరుగుబాటు మార్గంలో నడిపించాయని, దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా ఆయుధం ఎత్తుకునేలా చేశాయని పేర్కొన్నారు. 1946 నుండి 1951 వరకు జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వాములు, నిజాం రజాకారులపై ఆయుధంతో పోరాడినందుకు నాటి నిజాం ప్రభుత్వం ఆయన తలకు వెలకట్టిందని గుర్తు చేశారు. కామ్రేడ్ ఓంకార్ ఆదర్శవంతమైన జీవితం, పోరాట స్ఫూర్తిని స్మరిస్తూ 2025 మే 12 నుండి 2026 మే 12 వరకు సంవత్సరం పాటు వివిధ కార్యక్రమాలను ఎంసీపీఐయు పార్టీ నిర్వహిస్తోందని తెలిపారు. అందులో భాగంగా 2026 మార్చి 17న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్ రవీంద్రభారతిలో చట్టసభలో ఓంకార్ పాత్ర” అనే అంశంపై రాష్ట్రస్థాయి సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కవులు, కళాకారులు, మహిళలు, యువజనులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసీపీఐయు మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు పార్టీ నాయకులు ఖమ్మం శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు:ఎంఈఓ





**విజేత,రాయికోడ్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14వ తేది శనివారం నుంచి ఏప్రిల్ 13 వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేశామని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల విద్యాధికారి నర్సింలు తెలిపారు. మరిన్ని వివరాలు తెలియజేస్తూ రాయికోడ్ లో 2 పరీక్ష కేంద్రాలు ఆదర్శ పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేశామని ఆదర్శ పాఠశాలలో 237 మంది విద్యార్థులు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 203 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని ప్రతి కేంద్రం వద్ద ఒక చీఫ్ సూపరింటెండెంట్ చొప్పున ఇద్దరు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పటిష్టమైన నిఘా ఉంటుందని,పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు అలాగే విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా తాగునీరు, ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి కేంద్రంలో ఓఆర్ఎస్, ఇతర మౌలిక వసతులు కల్పించినట్లు ఆయన స్పష్టం చేశారు.విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉతీర్ణత సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల వనరులకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శకాల ప్రకారం ఒంటిపూట బదులు సాధారణ పాఠశాలలు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు,పదో తరగతి పరీక్షా కేంద్రాలుగా ఉన్న పాఠశాలలు మధ్యాహ్నం 1:00 నుండి సాయంత్రం 5:00 వరకు పనిచేస్తాయని ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పనిచేసే అన్ని పాఠశాలల్లో మధ్యాహ్నం 12:30 గంటలకు భోజనం వడ్డించి ఆ తర్వాతే విద్యార్థులను ఇంటికి పంపాలని సూచించారు.

## పరీక్షల వేళ ప్రైవేట్ పాఠశాలల ఫీజుల ఒత్తిడి విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన




**విజేత చొప్పదండి :** పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బకాయి ఫీజులు చెల్లించకపోతే హాల్ టికెట్లు ఇవ్వమని లేదా పరీక్షలకు అనుమతించమని హెచ్చరిస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని పాఠశాలల్లో ఫీజులు పూర్తిగా చెల్లించని విద్యార్థులను తరగతుల నుండి బయటకు పంపడం, పరీక్షల సమయంలో ప్రత్యేకంగా గుర్తించడం వంటి చర్యలు తీసుకుంటున్నారని సమాచారం. దీంతో పరీక్షలపై దృష్టి పెట్టాల్సిన విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పలువురు పేర్కొన్నారు.పరీక్షల సమయంలో ఫీజుల కోసం ఇంత ఒత్తిడి చేయడం వల్ల చదువుపై దృష్టి పెట్టడం కష్టమవుతోంది” అని విద్యార్థులు వాపోతున్నారు.విద్యార్థులపై ఇలాంటి ఒత్తిడి చేయకూడదని, పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని విద్యా హక్కులసంఘాలు,అభిప్రాయపడుతున్నాయి. సంబంధిత అధికారులు కూడా ఈ అంశంపై దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. ప్రైవేట్ పాఠశాలల్లో ఇష్టానుసారంగా వసూలు చేస్తున్న ఫీజుల వివరాలనుఅధికారులు సేకరిస్తున్నారు. ఫీజుల కమిషన్ ద్వారానే ప్రతి ఏటా ఫీజులను నిర్ధారించేలా కొత్త చట్టం తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఇది జరుగుతే పిల్లలను చదివించే సగటు తల్లిదండ్రులకు పెద్ద ఊరట లభిస్తుంది

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ

**విజేత చొప్పదండి :** చొప్పదండి కోనేరుపల్లి గ్రామం లో ఉపాధి హామీ పనులను చొప్పదండి మండల ఎంపీడీఓ వేణుగోపాల్ రావు శుక్రవారం పరిశీలించారు,ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా కోనేరుపల్లి గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజు తో కలిసి నర్సరీ సందర్శించి మొక్కల షిఫ్టింగ్ గ్రేడింగ్ గురించి కూలీలకు సలహాలు, సూచనలు ఇచ్చారు, అనంతరము ఎంజీఎంఆర్ ఈజీ ఎస్ వర్క్ సైట్ సందర్శించి కూలీలకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్ లు అందించి ఉపాధి హామీ పథకం అనేది అక్షయ పాత్ర వంటిదని ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు, వార్డు సభ్యులు కోలపురి మమత, కార్యదర్శి త్రిదండపాణి శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ జగదీష్ , గజ్జెల అశోక్, మొగిలి తదితరులు పాల్గొన్నారు

## బలుసులమ్మ సేవలో బాపిరాజు



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** తాడేపల్లిగూడెం గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ బలుసులమ్మ వారి జాతర మహోత్సవంలో పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు పాల్గొన్నారు. శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తో కలిసి శుక్రవారం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాపిరాజు మాట్లాడుతూ బలుసులమ్మ తల్లి ఆశీస్సులతో తాడేపల్లి గూడెం ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ ఈ జాతర మహోత్సవాలను అపూర్వ రీతిలో అత్యంత వైభవంగా నిర్వహించడం అభినందనీ యమన్నారు. జాతర సందర్భంగా పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంద ని అన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో తాడేపల్లిగూడెం అని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగపరచుకోవాలి

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఈ నెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు. అంతేకాకుండా ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కాబట్టి, పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకో వాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

## సమాజ సేవ లో పరమేశు బయోటెక్ సేవలు అభినందనీయం

### గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు







**విజేత. బి దేవరపల్లి :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో పరమేశు బయోటెక్ ఫ్యాక్టరీ. యాజమాన్యం సౌజన్యంతో కోటి రూపాయలు వ్యయంతో దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి అదనపు గదులు నిర్మాణానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ. పి ఫోర్ విధానంలో భాగంగా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు పరమేశు బయోటెక్ చేయూత నందించడం హర్షనీయమని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. పరమేశు బయోటెక్ చైర్మన్. తేతలి ఉపేందర్ రెడ్డి . ఎండి. ఆనంద్ స్వరూప్ మాట్లాడుతూ. సామాన్య ప్రజలు ఆరోగ్య భద్రత కోసం సమాజ సేవలో తమ ఫ్యాక్టరీ ఎప్పుడు సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తామని తెలియజేశారు. ఉంటుందని అన్నారు. దేవరపల్లి గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. దేవరపల్లి గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సంస్థ చైర్మన్ ఉపేందర్ రెడ్డి కి. ఎండి ఆనంద స్వరూప్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్. కడిమి వీర కుమారి. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు తంగేళ్ళ ము నేశ్వర రావు. గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు. రాజమహేంద్రవరం జి జి హెచ్ అభివృద్ధి కమిటీ సభ్యులు. గన్నిమని హరికృష్ణ. టిడిపి నాయకులు సుంకర దుర్గారావు. సొసైటీ చైర్మన్ ఉప్పులూరి నోమేంద్ర రామారావు. ముళ్ళపూడి దొరాజి చౌదరి. ఎ. అనిల్. ఎంపీడీవో నాగార్జున రావు.. తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు పట్టణ టిడిపి అధ్యక్షులు నందిగం శ్రీధర్. .ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు. సిబ్?

విజేత



# జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

ద్వితీయ సంవత్సరంలో 398 మంది విద్యార్థులు గైర్హాజర్



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి** :2025-26 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలో ఇంటర్ ప్రధాన పరీక్షలు శుక్రవారంతో ముగిశాయి. రెండవ సంవత్సరం రసాయనశాస్త్రం,వాణిజ్య శాస్త్రం,ఒకేషనల్ బ్రిడ్జి కోర్సు పరీక్షలు ప్రశాంతంగా జరగగా 97.5శాతం విద్యార్థులు హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ తెలిపారు. జిల్లాల్లో మొత్తం 16.219మంది విద్యార్థులకు గాను15,721మంది హాజరయ్యారని 398మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని తెలిపారు. జనరల్ లో మొత్తం 14.085 మంది విద్యార్థులకు గాను 13.783మంది విద్యార్థులు హాజరు కాగా ఒకేషనల్ లో 2034 మంది విద్యార్థులకు గాను 1.938 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. జిల్లాలో మొత్తం 58 పరీక్షా కేంద్రాలకు గాను 55 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని డిఐఈఓ తెలిపారు. 10పరీక్ష కేంద్రాలను డిఐఈఓ, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 14, హై పవర్ కమిటీ 5, సిట్టింగ్,ఫ్లయింగ్ స్క్వాడ్ లు మొత్తం 26 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షించారన్నారు. 17 పరీక్ష కేంద్రాల్లో వోకేషనల్ బ్రిడ్జి కోర్సు పరీక్షలు సోమవారం వరకు జరుగుతాయని ఆయన తెలియజేశారు. జిల్లాలో ఈ సారి పకడ్బందీ చర్యల ద్వారా ఎలాంటి కాపియింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు,హైపర్ కమిటీ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,సిట్టింగ్స్ స్క్వాడ్ బృందాలు నిరంతరం జిల్లాలోని 58 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తూ పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు. ఈసారి జిల్లాలో ఒకే విద్యార్థి పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు అయ్యిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణకు పోస్టల్ డిపార్టెంట్, విద్యుత్తు, ఆర్టీసీ, రెవెన్యూ, పోలీస్ ఇతర అన్ని శాఖల సమన్వయం సహకారంతో పరీక్షలను ఇంటర్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం ప్రశాంతంగా నిర్వహించామన్నారు. పరీక్షల నిర్వహణకు సహకరించిన అందరికి డిఐఈఓ రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# దివ్యాంగ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటున్నారు







నగర మేయర్ ఉమారాణి

స్నేహ సొసైటీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్నేహ సొసైటీలో మామూలు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ధీటుగా దివ్యాంగ విద్యార్థులు అన్ని రంగాల్లో సకలాంగులకు దీటుగా ముందుంటున్నారని నగర మేయర్ ఉమారాణి హర్షం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతినగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్, సఖి వన్ స్టాప్ సెంటర్ సంయుక్తంగా శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి, ప్రముఖ సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ ప్రతిమా రాజ్, విజయలక్ష్మి హాస్పిటల్స్ గైనకాలజిస్ట్ డా.బండారి సుజాత, నిజామాబాద్ అర్బన్ సిడిపిఓ సౌందర్య తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహ సొసైటీ ఒక గొప్ప ఆశయంతో ఏర్పాటు చేసి ఎంతో మంది దివ్యాంగ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతిదని అభినందించారు. స్నేహ సొసైటీ అభ్యున్నతికి తమ వంతు బాధ్యతగా సహకారం అందజేస్తానని నిజామాబాద్ మేయర్ హామీ ఇచ్చారు. అనంతరం సీనియర్ వైద్యులు డాక్టర్ ప్రతిమారాజ్ మాట్లాడుతూ ప్రతి ఆడపిల్ల ఒక లక్ష్యంతో కష్టపడి జీవితంలో వస్తున్న ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడి ముందుకు సాగినప్పుడే ఉన్నత స్థాయిలో రాణిస్తారని తెలిపారు. మౌంట్ ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన ఘనత దివ్యాంగ మహిళకే దక్కిందని అలాగే ఎంతోమంది మహిళలు కష్టపడి చదువుకొని దేశస్థాయిలో టాపర్లు గా నిలిచిన ఘనత మహిళల్లో ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓపికతో చదువుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని తెలియజేశారు. అనంతరం ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బండారి సుజాత, అర్బన్ సిడిపిఓ సౌందర్య మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నిలదొక్కుకోవడానికి చదువు చాలా ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఆడ మగ అని తేడా లేకుండా ఆడపిల్లలు మహిళలు విద్యా, వైద్యం, వ్యాపారం ప్రతి రంగంలో కూడా రాణిస్తున్నారని తెలియజేశారు. ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని శ్రమ పట్టుదల నమ్మకంతో ధైర్యంతో ముందుకు సాగినప్పుడు ఉన్నత శిఖరాలు అధిరోహించడం జరుగుతుందన్నారు. ఒక మహిళ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలుగుతుందన్నారు. లక్ష్యం,శ్రమ,పట్టుదలతో ముందుకెళ్తే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు.. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులైన బైసా సంగీత,వీరనేని రమాదేవి,బొడ్డు లక్ష్మీదేవి, అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ .జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలల ప్రిన్సిపల్ రాజేశ్వరి, సు శాలువలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో లత,తీరునగరి విరజ,సుధా వేరోనిక, ఏ. రాజ్యలక్ష్మి,డి.సునీత లను సన్మానించారు.

# ఇందూర్ తిరుమలలో అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం







పాల్గొన్న మంత్రి కొండ సురేఖ

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలంలోని నర్సింగ్ పల్లి లో గల ఇందూర్ తిరుమలలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం కళ్యాణ వేడుకల్లో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయం నేపథ్యం తెలుసుకొని తాను సంభ్రమాశ్చర్యాలకు గురి అయ్యానని మంత్రి అన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం సేవా తత్పరత తో సమాజ సేవ దృక్పథంతో, సమాజానికి జ్ఞానం అందించాలనే గొప్ప ఆలోచనతో ఈ ఆలయాన్ని శ్రీమాన్ నర్సింహారెడ్డి కట్టించడం చాలా గొప్ప విషయమని మంత్రి అన్నారు. స్వామివారి కళ్యాణంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని, భవిష్యత్తులో అవకాశం దొరికితే మళ్లీ మళ్లీ ఇందూరు తిరుమలకు వస్తానని తెలిపారు. తిరుమల తిరుపతికి వెళ్లలేని వారు ఇందూరు తిరుమలలో ఆ భక్తిని, శక్తిని దక్కించు కోగలుగుతున్నారని అన్నారు. స్వామి వారి కల్యాణంలో పాల్గొంటే కన్యాదాన ఫలం వస్తుందని దేవనాథ జీయర్ స్వామి వారు అన్నారు. ఉదయం యజ్ఞ కార్యక్రమం ముగిసిన తరువాత స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో పరిసరాలు భక్తులతో నిండిపోయింది. ఈ కార్యక్రమాల్లో దేవనాథ జీయరు స్వామి, ప్రముఖ సినీ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ రెడ్డి, ఆలయ ప్రధాన ధర్మకర్త నరసింహారెడ్డి, సినీ హీరో ఆశిష్, విజయసింహ రెడ్డి, రాములు, ప్రవీణ్, పృథ్వి,నరాల సుధాకర్, నర్సారెడ్డి, రాజేశ్వర్, రమేష్, భాస్కర్, నరేందర్, మురళి, యాజ్ఞాచార్యులు అనంత ఆచార్య, సంపత్ కుమార్ ఆచార్య, రోహిత్ కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి కొండా సురేఖ కి ఘన స్వాగతం**

అటవీ శాఖ పర్యావరణ ఎండోమెంట్స్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కి నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నిజామాబాద్ నగర మేయర్ ఉమా రాణి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, పీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, మాజీ నగర మేయర్ ఆకుల సుజాత, ఏఐసీసీ కోఆర్డినేటర్ కప్కర్ గన్‌రాజ్, మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జగడం సుమన్ పాల్గొన్నారు.

# మహిళలఆర్థికాభివృద్ధికిప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది







రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.శుక్రవారం మహాదేవపూర్ మండలంలోని గిరిజన సంక్షేమ భవన్‌లో కుట్టు మిషన్ల శిక్షణా కార్యక్రమం, స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజీ పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీదర్ బాబుమాట్లాడుతూ మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా సంఘాలకు ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖల ద్వారా రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు మరియు ఉద్యాన యాంత్రీకరణ పరికరాలను అందజేశారు.మహిళలు శిక్షణతో పాటు ఉత్పత్తి సాధనకు కూడా మహిళలు కృషి చేయాలని సూచించారు. త్వరలోనే కాటారం, మంథని ప్రాంతంలో గార్మెంట్స్ చిన్న ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మహాదేవపూర్ ప్రాంతంలో అగరుబత్తుల తయారీకి సంబంధించిన పెద్ద అగరు వత్తుల కంపెనీ ద్వారా మహిళలకు శిక్షణకార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు -వెల్లడించారు.శిక్షణ పొందిన మహిళలు నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసినప్పుడే వాటికి మంచి మార్కెట్ లభిస్తుందని, తద్వారా లాభాలు పొందవచ్చని మంత్రి తెలిపారు. రాజీవ్ యువశక్తి ద్వారా డైరీ ఉత్పత్తులపై కూడా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఒక సమగ్ర వ్యవస్థ ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. మహిళా శక్తి క్యాంటీన్లు సక్రమంగానిర్వహించకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు త్వరలోనే పెట్రోల్ బంకులుఏర్పాటుచేయనున్నట్లు, వాటి నిర్వహణకు అవసరమైన శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే వదినపల్లి, నాచారం ప్రాంతాల్లో సోలార్ పవర్ స్టేషన్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి ఈ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేస్తోందని మంత్రి తెలిపారు. రైతులకు రైతు భరోసా పథకం, సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని చెప్పారు.అలిమ్ సమస్త సంస్థ మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలను ముందుకు తీసుకెళ్తోందని మంత్రి అభినందించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణతో పాటు వివిధ సంస్థలను పరిచయం చేయాలని సూచించారు. వయాట్రీస్ మరియు అలిమ్ సంస్థల ద్వారా మూడు మండలాల్లో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కుట్టిన వస్త్రాలను మార్కెటింగ్ చేయడానికి కూడా అలిమ్ సంస్థ ముందుకు రావాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, గ్రంథాలయాలు సంస్థ చైర్మన్ రాజబాబు, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజబాబు,డిఆర్డిఓ బాలకృష్ణ, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, సర్పంచ్ హసీనా భాను తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి జరిగే పదవ తరగతి పరీక్షకు అన్ని రకాల ఏర్పాట్లు

ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి హిర్యానాయక్.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** నేటి నుండి జరిగే పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు రాయడానికి ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రతి సెంటర్ లో కావలసిన పూర్తి ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాధికారి తెలిపారు. 10వ తరగతి 2026 వార్షిక పరీక్షలు నేటి నుండి 13 ఏప్రిల్ 2026 వరకు జరుగుతాయని, ఇబ్రహీంపట్నం మండలంలో మొత్తం 12 పరీక్షా కేంద్రాలలో పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ... గవర్నమెంట్ హై స్కూల్ ఇబ్రహీంపట్నంలో 140 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ హై స్కూల్ శేరిగూడలో 220 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ ఇబ్రహీంపట్నం 220 మంది విద్యార్థులు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ ఇబ్రహీంపట్నం 175 మంది విద్యార్థులు, ప్రియాంక హై స్కూల్ ఇబ్రహీంపట్నం 200 మంది విద్యార్థులు, గురుకుల విద్యాపీట్ "ఏ సెంటర్" ఇబ్రహీంపట్నం 220 మంది విద్యార్థులు, శాస్త్ర గ్రామర్ హై స్కూల్ ఇబ్రహీంపట్నం 210 మంది విద్యార్థులు, టిఆర్ఎస్ హై స్కూల్ "ఏ సెంటర్ " ఇబ్రహీంపట్నం 200 మంది విద్యార్థులు, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఇబ్రహీంపట్నం 210 మంది విద్యార్థులు, ఇండియన్ పబ్లిక్ స్కూల్ 200 మంది విద్యార్థులు, గురుకుల విద్యపీట్ "బి సెంటర్ ఇబ్రహీంపట్నం 200 మంది విద్యార్థులు, టి ఆర్ ఆర్ హై స్కూల్ "బి సెంటర్" ఇబ్రహీంపట్నం 170 మంది విద్యార్థులు మొత్తం విద్యార్థులు 2365 విద్యార్థులు హాజరవుతున్నారు, అన్ని సెంటర్లకు కనీస వసతులు కల్పించామని ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి హిర్యానాయక్ తెలిపారు.

# ఏప్రిల్ లో సమ్మెను విజయవంతం చేయాలి వాల్ పోస్టర్ విడుదల



**విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పట్టణంలోని సిహెచ్ పి లో ఏఐటీయూసీ నాయకులు సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ ఆధ్వర్యంలో ఏప్రిల్ లో యూనియన్ తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్ కరపత్రం విడుదల చేయడం జరిగినది. కార్యక్రమాన్ని ఉద్దేశించి అక్బర్ ఆలీ మాట్లాడుతూ సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైందని కేసీఆర్ ప్రభుత్వం సింగరేణిని దోచుకుందని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు అంతకంటే ఎక్కువగా చేస్తుందని ఎద్దేవా చేశారు టెండర్లలో కమిషన్లు సింగరేణికి రావాల్సిన 50 వేలకోట్ల రూపాయల బకాయిలు వెంటనే విడుదల చేయాలని అలాగే స్ట్రక్చర్ కమిటీ సమావేశాలలో ఒప్పుకున్న అంశాలను సర్క్యులర్ రూపంలో విడుదల చేయాలని సింగరేణి కార్మికుల చెక్స్ మీద ఇన్కమ్ టాక్స్ సింగరేణి సంస్థ భరించాలని సొంతింటి పథకం కంపెనీలో ఖాళీగా ఉన్నపోస్టులను ఇంటర్నల్ కార్మికులతో నింపాలని ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే సర్కులర్ రూపంలో విడుదల చేయాలన్నారు కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ వేతలు అందించాలని తెలంగాణ లోని బొగ్గు బ్లాక్కులను సింగరేణి సంస్థకే కేటాయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, సిహెచ్ పి పిట్ సెక్రటరీ హరి రామకృష్ణ, అసిస్టెంట్ సెక్రటరీ మాదాసి వేణుగోపాల్, కమిటీ సభ్యులు కృష్ణస్వామి, మండల శ్రీనివాస్,కుంభం శ్రీనివాస్, వెంకటస్వామి,శ్రీకాంత్,రజిత అనిత,మానస, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ముందస్తు చర్యలు తీసుకోవాలి

మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి లేఖ రాసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాబోయే గోదావరి పుష్కరాలు 2027ను దృష్టిలో ఉంచుకుని నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని గోదావరి నది తీర ప్రాంతాల్లో ఉన్న ఘాట్‌ల వద్ద సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో గోదావరి తీరం వెంట ఉన్న ఘాట్‌లకు కోట్లాది భక్తులు వచ్చే అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. ముఖ్యంగా కందకుర్తి, పోచంపాడ్, తడపాకల్, వాల్గొట్ వంటి ప్రధాన ఘాట్‌ల వద్ద భారీగా భక్తుల రద్దీ ఉండనున్నందున ఈ ప్రాంతాల్లో ప్రత్యేకంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఘాట్‌ల అభివృద్ధి, రహదారుల విస్తరణ,ట్రాఫిక్ నిర్వహణ, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య సదుపాయాలు, పోలీస్ భద్రత, సీసీ కెమెరాలు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక సేవలు, విద్యుత్ సరఫరా, హైమాస్ట్ లైట్లు, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు, పార్కింగ్ ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. పుష్కరాల సమయంలో కోట్లాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# స్వచ్ఛ వార్డుకు ప్రజల సహకారం అవసరం: కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మున్సిపాలిటీలో పారిశుధ్యంపై కొనసాగుతున్న ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ 6వ వార్డు కౌన్సిలర్ సల్ల కృష్ణవేణితో కలిసి వార్డులో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులోని డ్రైనేజీల శుభ్రత, చెత్త తొలగింపు పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ చెత్త బండిలోనే వేయాలని ప్రజలకు సూచించారు. స్వచ్ఛమైన వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని ఆమె కోరారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం ద్వారా పారిశుధ్య నిర్వహణ మరింత సులభంగా జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆర్పీ, బస్తీవాసులు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

చేబర్తి గ్రామం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

గ్రామ సర్పంచ్ ర్యకం యాదగిరి



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి గ్రామం లో శుక్రవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేబర్తి గ్రామంలో తడిచెత్త, చెత్త పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ర్యకం యాదగిరి, గ్రామ సెక్రెటరీ సిద్దేశ్వర్,మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా చేసి పారిశుద్ధ కార్మికులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ లింగని కనకయ్య, సఫాయి కార్మికులు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి ముంజం ఆనంద్



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలం కోయవాగు గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సమావేశం జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, వి. బి. జి రామ్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంక్రాంతి నుంచి బకాయిలు చెల్లించకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, పని ప్రదేశాల్లో తాగునీరు, ఫస్ట్ ఎయిడ్, పనిముట్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. రోజుకు రూ.800 కూలి, సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న కొండల్ గౌడ్ దంపతులు

భద్రాచల రామయ్యకు భక్తితో తలంబ్రాలు

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**విజేత గజ్వేల్ :** కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని భద్రాచల రామయ్య కళ్యానానికి మేము సిద్ధం అంటూ రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి రామభక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నెంటూర్ గ్రామానికి చెందిన గౌరయ్యగారి కొండల్ గౌడ్ కవిత దంపతులు వడ్లను ఒలిచి తలంబ్రాలుగా మార్చి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుకి శుక్రవారం తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ మన చేతులతో ఒలిచి అందించే తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల సీతారాముల కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఈ గోటి తలంబ్రాలలో పాల్గొనాలన్నారు.

## కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా







**విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా ఉపాధి కల్పనా శాఖ, కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో జాబ్ మేళా జరిగింది. ఈ మేళాలో 165 మంది విద్యార్థులకు ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్లో నమోదు ప్రక్రియ పూర్తయింది. 68 మంది అభ్యర్థులు హాజరు కాగా, మెడిప్లస్ సంస్థ ఇంటర్వ్యూలలో 8 మంది ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి, జిల్లా ఉపాధి అధికారి బి. కిరణ్ కుమార్, సంస్థ ప్రతినిధి రాజు, శ్రీనివాసరావు, శ్రీకాంత్, అధ్యాపకులు రాజేశ్వర్, మహేశ్, సతీష్, సానియా తదితరులు పాల్గొన్నారు.

## నీటి ట్యాంకుల శుభ్రతపై అవగాహన స్వయంగా శుభ్రపరిచిన కమిషనర్



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మున్సిపాలిటీలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నీటి ట్యాంకుల శుభ్రతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతి స్వయంగా నీటి ట్యాంకును శుభ్రపరిచి, సిబ్బందికి, ప్రజలకు ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుకోవడంపై సూచనలు ఇచ్చారు. క్రమం తప్పకుండా శుభ్రపరచడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏఈ, ఎన్విరానమెంటల్ ఇంజనీర్, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం



అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలోమంత్రి పొంగులేటిశ్రీనివాసరెడ్డి





**విజేత ఖమ్మం ప్రతినిధి :** కామేపల్లి మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమశీ మరియు బీటీ రోడ్డు ప్రారంభోత్సవాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమాల లాంటి పలు అభివృద్ధి కార్యక్రమాలలో శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రధాన అనుచరుడు,మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో పండితాపురం పశువుల సంత నుండి మధ్యాహ్నం 12 గంటలకు భారీ బైక్ ర్యాలీ జరిగింది. మొదట మల్లిబాబు యాదవ్ ఇంటిలో ఏర్పాటుచేసిన తేనేటీ విందు కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాం రెడ్డి చరణ్ రెడ్డి, షేక్ పతే మహమ్మద్, ధనియాకుల హనుమంతరావు,గింజల నర్సిరెడ్డితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఇందిరమ్మ రాజ్యంలో పేదలను గుర్తించి వారి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాన్ని చూసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, ప్రతి పేదవాడికి పథకాలు అందేటంతవరకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటానని, ఇచ్చిన మాట తప్పుకోవడం జరగదని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ అనురాధ, రాశీ రెడ్డి జగన్నాథ్ రెడ్డి ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ధరావత్ లాలు నాయక్, ఎస్.కె రబ్బానీ పాషా గుజ్జర్లపూడి రాంబాబు తోటకూరి శివయ్య, విట్టా శీను, చింటూ, పరిమిశెట్టి సాంబయ్య గుగులోతు రవి జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల లక్ష్మీనారాయణ, పాటిబండ్ల ప్రసాద్ బాదావత్ నాగరాజు చల్ల మల్లయ్య బండి ఎల్లయ్య, బండి ఉపేందర్ దేరంగుల తిరపయ్య, జన్నారపు లింగయ్య,శీలం పుల్లయ్య దనియాకుల మాధవరావు మొగిలి శ్రీను, అయితన బోయిన విట్టల్ రావు, ఇమ్మడి రామనాథం గోపిరెడ్డి, ఏపూరి మల్లయ్య బొడ్డు లక్ష్మీనారాయణ, కోలా వెంకటేశ్వర్లు రాందాస్, గబ్రు నాయక్, కొమ్మినేని శ్రీనివాసరావు, మద్దినేని రమేష్ బాబు, మంద నాగేశ్వరరావు, నల్లమోతు లక్ష్మయ్య, అధికారులు సర్పంచులు అనధికారులు, మాజీ ఎంపీటీసీ లు, ప్రజాప్రతినిధులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి శాస్త్రవేత్త భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి కలిగే ప్రమాదాలను వివరించారు. ప్రిన్సిపల్ కె.శ్రీదేవి విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో ముందుండాలని సూచించారు.

## డబుల్ బెడ్రూమ్ ఇళ్లు అర్హులకే కేటాయించాలి సబ్ కలెక్టర్కు బీఆర్ఎస్ కౌన్సిలర్ల వినతి



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకత పాటించి అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను నిబంధనల ప్రకారం పరిశీలించి నిజమైన అర్హులకే కేటాయించాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో అనర్హులకు ఇళ్లు కేటాయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయి విచారణ జరిపి పారదర్శకంగా కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన పేద కుటుంబాలకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ను వారు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్,బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సల్ల కృష్ణవేణి, కాంపెల్లి రాజం, తిరుమల వాసు, దొంగల రాజకుమార్, ఆశాది మధు, నాయకులు ఈట రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కుమ్మర మొల్లమాంబ జయంతి వేడుకలు



**విజేత ఖమ్మం ప్రతినిధి :** "శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం" ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో తొలి తెలుగు మహిళా కవయిత్రి, కుమ్మర ఆడపడుచు కుమ్మర మొల్లమాంబ 586 జయంతి ని ఘనంగా ఖమ్మం లో నిర్వహించడం జరిగింది, కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు మొల్లమంబ విగ్రహం కి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించినారు. రామాయణాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా అచ్చ తెలుగులో రచించిన గొప్ప ధన్యజీవి అని, మొల్లమంబ జీవిత చరిత్ర గురించి ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు మాట్లాడటం జరిగింది. గౌరవ అధ్యక్షులు చిలువేరు జనార్దన్ ,జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల సైదులు , ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ , తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్ , బీసీ ఉద్యోగ సంఘం అధ్యక్షులు యాదల నాగేశ్వరావు , యువజన విభాగం అధ్యక్షులు దరిపల్లి వీరబాబు , ఖమ్మం టౌన్ కోశాధికారి బాడిశ హరీష్ , మల్లెల వీరబాబు , నీలకంఠం రామారావు , చలిగంటి బిక్షమయ్య , తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ప్రతిభ.. కానిస్టేబుల్, హోంగార్డుకు అభినందనలు



**విజేత, దుండిగల్ :-** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. ఇటీవల జరిగిన ఘటనలో దొంగలను పట్టుకునే క్రమంలో చాకచక్యంగా వ్యవహరించిన బ్లూ కోట్స్లో పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ చిరంజీవి మరియు హోంగార్డ్ రవీందర్లను అధికారులు సన్మానించారు.ఈ సందర్భంగా దుండిగల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉన్నతాధికారులు వారిద్దరికీ శాలువాలు కప్పి, ప్రశంసా పత్రాలు అందజేశారు. విధి పట్ల నిబద్ధతతో పని చేసి ప్రజల భద్రత కోసం కృషి చేస్తున్న పోలీసు సిబ్బందికి ఈ సన్మానం ప్రేరణగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.పోలీసు శాఖలో పనిచేసే సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల బోధన భేష్









**విజేత ఖమ్మం ప్రతినిధి :-** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మండల పరిషత్ పాఠశాలలు ఆంగ్లబోధనలోముందున్నాయని,తల్లంపాడుప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని సర్పంచ్ అంబేద్కర్ అన్నారు.శనివారం పాఠశాల ఆవరణలో జరిగిన స్కూల్ డే కమ్ ఫేర్వెల్ పార్టీ వేడుక సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. విద్యార్థుల ఆంగ్ల ఉపన్యాసం అద్భుతంగా ఉందనిమెచ్చుకున్నారు.పాఠశాలకు కావలసిన సదుపాయాలను కల్పించే ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. పూర్వ ఉపాధ్యాయులు పీవీ రమణ పంపిణీచేసిన పరీక్ష ప్యాడ్ లను పెన్నులు విద్యార్థులకు అందించారు.సభకు అధ్యక్షత వహించిన పాఠశాల హెచ్ ఎం హైమావతి మాట్లాడుతూ ఎఫ్రీ చైల్డ్ రీడింగ్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నామని. పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహం అభినందనీయమని అన్నారు. ఉపాధ్యాయులు,కవి, కటుకోర్భ్వల రమేష్ సభా సమన్వయం చేశారు. సభ ప్రారంభానికి ముందు విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలుఅలరించాయి.కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగలక్ష్మి,రాకేష్, విశ్రాంత ఉపాధ్యాయులు పీవీ రమణ,వార్డు కౌన్సిలర్లు అశోక్,కార్తీక్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాసాయిపేట మండల కేంద్రంలో పరీక్షా కేంద్రానికి అన్ని ఏర్పాట్లు పూర్తి



**విజేత , మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్ష కేంద్రం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏం ఈ ఓ మధుసూదన్ రావు తెలిపారు. వాటర్, మెడికల్ ఎమర్జెన్సీ పోలీస్ సిబ్బందితోపాటు చీఫ్ సూపర్డెంట్ బాగా రెడ్డి డిపార్ట్మెంటల్ ఆఫీసర్ శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో పరీక్షలు జరుగుతాయి అని వారు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో బాలురు 55 బాలికలు 53 మొత్తం 108 విద్యార్థులు మాసాయిపేట ఇస్లాంపూర్ మల్కాపూర్ పాఠశాల ల నుండి పాల్గొంటారని పరీక్షా కేంద్రం చుట్టూ 144 సెక్షన్ మరియు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా స్వేచ్ఛగా పరీక్ష రాసే విధంగా వాతావరణం ఉంటుందని ఈ పరీక్ష ఉదయం 9:30 నుండి 12 వరకు 12:30 వరకు కొనసాగుతుందని ఐదు నిమిషాల వరకు ఆలస్యం వచ్చిన అనుమతిస్తారు పరీక్ష కేంద్రంలోకి పెన్ ప్యాడ్ మాత్రమే అనుమతిస్తారు సెల్ ఫోన్లు గాని డిజిటల్ వాచ్ లు గాని పుస్తకాలు గానీ బ్యాగులు అనుమతించారు.

## గ్యాస్ ఏజెన్సీ?రెస్టారెంట్ ను తనిఖీ చేసిన కలెక్టర్

ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967 కు కాల్ చేయాలని వినియోగదారులకు సూచన





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గ్యాస్ కొరత నెలకొందనే వదంతుల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితుల పరిశీలన కోసం స్వయంగా తనిఖీలు నిర్వహించారు. నగరంలోని తిలక్ గార్డెన్ ఎదురుగా గల భారత్ గ్యాస్ ఏజెన్సీ అయిన శిల్పా ఎంటర్ ప్రైజెస్ ను,అదే ప్రాంతంలో కొనసాగుతున్న జాఫ్రాన్ హౌజ్ మల్టీ కుషన్ ఫ్యామిలీ రెస్టారెంట్ లను శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ముందుగా గ్యాస్ ఏజెన్సీని సందర్శించిన కలెక్టర్, ఆన్ లైన్ బుకింగ్ వివరాలు పరిశీలించారు. ఎల్.పీ.జీ గ్యాస్ సిలిండర్ల స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎన్ని బుకింగ్ లు అవుతున్నాయి, తదనుగుణంగా సిలిండర్ల పంపిణీ జరుగుతోందా అని ఆరా తీశారు. ఇప్పటికైతే ఎలాంటి కొరత లేదని నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే గ్యాస్ కొరత వదంతుల వల్ల బుకింగ్ లు పెద్ద ఎత్తున పెరిగాయని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల పంపిణీలో అక్రమాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తూ సిలిండర్లను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆన్లైన్ బుకింగ్ లో వినియోగదారులకు ఏవైనా సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే సంబంధిత కంపెనీల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967కు కాల్ చేయాలని వినియోగదారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ జాఫ్రాన్ హౌజ్ మల్టీ కుషన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు వండేందుకు వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్లను పరిశీలించారు. గృహ అవసరాలకు ఉద్దేశించిన డొమెస్టిక్ సిలిండర్లను వాడితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. వినియోగదారులకు పరిశుభ్రమైన ఆహార పదార్థాలను అందించాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# వంటగ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలి: సిపిఎం డిమాండ్

### గ్యాస్ బండలతో వినూత్న నిరసన.. సామాన్యుడిపై భారం మోపడం తగదు



**రఘునాథపల్లి, మార్చి 13 (విజేత):** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెనుబారంగా మారాయని, తక్షణమే ఈ ధరలను తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు: మహిళలకు ఇచ్చే కానుక ఇదేనా?: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్యాస్ ధరలు పెంచి కేంద్రం మహిళలకు 'విషపు కానుక' ఇచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు. ధరల మోత: గృహ వినియోగ సిలిండర్‌పై రూ. 60, వాణిజ్య సిలిండర్‌పై రూ. 115 పెంచి సామాన్యుడి నడ్డి విరిచారని మండిపడ్డారు. కార్పొరేట్ సేవలో కేంద్రం: రెక్కాడితే గాని డొక్కాడని పేదల కష్టార్జితాన్ని దోచి, అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. వ్యతిరేక విధానాలు: ఇప్పటికే నల్ల చట్టాలతో రైతులను, లేబర్ కోడ్‌లతో కార్మికులను ఇబ్బందులకు గురిచేసిన కేంద్రం.. ఇప్పుడు గ్యాస్ ధరల పెంపుతో సామాన్యుల బతుకులను ఛిద్రం చేస్తోందని విమర్శించారు. "మునిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా" ప్రజల పరిస్థితి తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ధరలు: అంతర్జాతీయంగా ఇంధన ధరలు తగ్గుతున్నా, దేశంలో మాత్రం ఎందుకు పెంచుతున్నారని ఆయన ప్రశ్నించారు.

**హెచ్చరిక:**

కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పెంచిన ధరలను తగ్గించకపోతే, పేద ప్రజలను సమీకరించి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

**పాల్గొన్న వారు:**

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పొదల నాగరాజు, కడారి ఐలయ్య, సాగ యాదగిరి, కాసాని పుల్లయ్య, నామాల యాదగిరి, కడారి అంజయ్య, మామిడాల సిద్దులు, రాధా, లక్ష్మి, అనిత, కందుల లింగయ్య, తోటకూరి అనిల్, సాగ సాంబరాజు, పులిగిల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

### పోలీస్ కమీషనర్ సాయిచైతన్య వెల్లడి



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్ సమీపంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జిల్లాలోని మొత్తం 144 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163?బిఎన్ఎస్ఎస్ (పాత సెక్షన్ 144 సిఆర్‌పిసి) అమలులో ఉంటుందని వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా చేరడం నిషేధమని, పరీక్షా కేంద్రాల సమీపంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు లేదా మైకులు, డిజేలతో ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాప్‌లు, స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయబడుతుందన్నారు. కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామన్నారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, నిషేధిత వస్తువులు తీసుకురావడానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని సీపీ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ఆధ్వర్యంలో వాణిజ్యసముదాయాలు

### హోటల్ టిఫిన్ సెంటర్ లపై ఆకస్మిక తనిఖీ

### సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు భాస్కర్ రాజు సురేందర్ రెడ్డి







**విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ ఆదేశాలు పై అధికారుల సూచనల మేరకు సివిల్ సప్లై శాఖ ఎన్ఫోర్స్మెంట్ టీం ప్రత్యేక బృందంగా ఏర్పడి పట్టణంలోని వాణిజ్య సముదాయాలు,హోటళ్లు టిఫిన్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.గృహ అవసరాల కోసం ప్రభుత్వం అందించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు కొందరు వ్యాపారులు తమ హోటల్ వ్యాపార నిమిత్తం కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్నారనే సమాచారం అందడంతో ఈ తనిఖీలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని వివిధ హోటళ్లు మరియు టిఫిన్ సెంటర్లలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో గృహ అవసరాల కోసం వినియోగించాల్సిన 13 డొమెస్టిక్ సిలిండర్లు అక్రమంగా కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్నట్లుగుర్తించబడింది. ఈ విషయమై నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా,ఎవరైనా గృహ అవసరాల సిలిండర్ల నుండి అక్రమంగా గ్యాస్ ఫిల్లింగ్ చేసినట్లు గుర్తించిన పక్షంలో, వారి పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ అంశంపై పూర్తి వివరాలతో జిల్లా కలెక్టర్, పౌర సరఫరాలశాఖఉన్నతాధికారులకుని వేదికసమర్పించ బడుతుందని సంబంధిత అధికారులు తెలిపారు.ఇకముందు ఎవరైనా గృహ అవసరాల కోసం కేటాయించిన డొమెస్టిక్ సిలిండర్లనువాణిజ్య అవసరాలకు వినియోగించినట్లు గుర్తించిన పక్షంలో, వారి పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం తో పాటు కేసులు కూడా నమోదు చేయబడతాయని అధికారులు హెచ్చరించారు.ఈ ఆకస్మిక తనిఖీలలో సివిల్ సప్లై శాఖకు చెందిన అధికారులుపాల్గొన్నారు. ముఖ్యంగా సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు భాస్కర్ రాజు, సురేందర్ రెడ్డి ఈ తనిఖీలలో పాల్గొన్నారు.

## కుక్కను ఢీకొని గాయాలపాలైన ద్విచక్రవాహనదారులు....ఆసుపత్రికి తరలింపు.



**విజేత, మామడ:** మండలంలోని తాంద్ర గ్రామానికి చెందిన బిచ్కుంద గంగాధర్ శుక్రవారం రోజు మెట్ పల్లి వెళ్లి తాంద్ర గ్రామానికి తిరిగి వచ్చేటప్పుడు బోరెగాం బాబాపూర్ గ్రామాల మధ్య రహదారిపై కుక్క అడ్డు రావడంతో బైకు పై వున్న మరోవ్యక్తి కి స్వల్ప గాయాలయ్యాయి.ఘటన లో కుక్క అకడిక్కడే మృతిచెందింది.స్థానికుల సమాచారంతో 108 అంబులెన్స్ సిబ్బంది ఇఎంటి శేఖర్,పైలెట్ విజయ్ కుమార్ సకాలంలో చేరుకుని బాధితులకు ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కోసం నిర్మల్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం జరిగింది.

## కోటగుళ్లను సందర్శించిన ఇంగ్లండ్ దేశస్థుడు



**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను శుక్రవారం ఇంగ్లండ్ దేశానికి చెందిన క్రిష్టోఫర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు నాగరాజు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టతను శిల్పకళా ప్రాముఖ్యతను రామప్ప గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు, వారి వెంట పురావస్తు శాఖ సిబ్బంది ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపించేసిన ఎమ్మెల్యే



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ లోని తాహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఆర్థికంగా ఎంతో సహాయపడుతుందని పేర్కొన్నారు. పెళ్లయిన ప్రతి ఆడబిడ్డ కుటుంబాలు ఈ యొక్క పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని జుక్కల్ నియోజకవర్గం అన్ని రంగాల అభివృద్ధిలో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సీమ షెట్కార్, తాహసిల్దార్ వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలానికి సంబందించిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ.పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు

## రూ. 147 కోట్లతో ఏడుపాయల అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నాం

### ఏడుపాయల ఈఓ వీరేశం





**విజేత,పాపన్నపేట :** ఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారి పుణ్యక్షేత్రం సంపూర్ణ అభివృద్ధి కోసం రూ.147 కోట్లతో ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆలయ ఈఓ వీరేశం తెలిపారు. శుక్రవారం హైద్రాబాద్ కు చెందిన తనికెళ్ళ ఇంటిగ్రేటెడ్ కన్సల్టెన్సీ సభ్యులు,స్థలాన్ని వరిశీలించారు.ఏడుపాయల్లో కాటేజిలు, అద్దాల మేడ, క్యూలైన్,ఒడిబియ్యం కౌంటర్, స్టార్ గదులు, బోనాల మంటపం తదితర అభివృద్ధి నిర్మాణాలు చేపట్టేందుకు, మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్లు కన్సల్టెన్సీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ మాధవి, ప్రాజెక్ట్ మేనేజర్ రవి, ఈఓ వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పదవతరగతి దశ నుండే ఉన్నతవిద్యకు బాటలు..!



**విజేత, మామడ:** మండలం లోని కొరిటికల్ గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు ఇన్స్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్ సుక్కు ఆధ్వర్యంలో శుక్రవారం పరీక్ష ప్యాడ్ లు పంపిణీ చేశారు. సుక్కు మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి అనేది పునాది లాంటిదని పదవ తరగతి నుండే ఉన్నత విద్యకు బాటలు పడతాయని అన్నారు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఫలితాలతోనే ఉజ్వల భవిష్యత్తు



**విజేత ఖమ్మం ప్రతినిధి :** విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షా సామాగ్రి సద్వినియోగం చేసుకోవాలని, పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు పొందుతారని ప్రధానోపాధ్యాయులు యం. నరేందర్ తెలిపారు. చెరువుమాధారం ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ప్రధానోపాధ్యాయులు నరేందర్ మాట్లాడారు.విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని, తల్లిదండ్రులు కన్నకలలు నెరవేర్చటానికి కృషిచేయాలని ప్రధానోపాధ్యాయులు నరేందర్ విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉజ్వల, యం శ్రీలత, ఎస్ శ్రీనివాస్, ఆర్ అరవింద్, వి కల్పవల్లి, పి వేణు, పి మంగేశ్వరి, బి ప్రసాద్, వి ఈశ్వరమ్మ, పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు



**విజేత బెల్లంపల్లి :** రేపటి నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో శ్రీనివాసరావు తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు గుమిగూడకుండా ఉండాలని సూచించారు. పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందు నుంచి పరీక్ష ముగిసిన తర్వాత ఒక గంట వరకు జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అఖండ హరినామ సప్తాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్ పాల్





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని ఖానాపూర్ ప్రాంతంలో ఉన్న విఠలేశ్వర నగర్‌లో నిర్వహిస్తున్న అఖండ హరినామ సప్తాహ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ భక్తులతో కలిసి భజనలు, హరినామ సంకీర్తనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ?భక్తి కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు ప్రజల్లో సద్భావన, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు యువతకు సనాతన ధర్మ విలువలను తెలియజేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న విఠలేశ్వర నగర్ పెద్దలు,యువ మండలి సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హరినామ సంకీర్తనతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, నిర్వాహకులు, భక్తులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భౌరంపేట్ లహారి గ్రీన్ పార్క్ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద పర్యటన





**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ లహారి గ్రీన్ పార్క్ కాలనీలో ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద శుక్రవారం కాలనీని సందర్శించారు. కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలపై స్థానికులు వినతి చేయడంతో ఆయన స్థానిక నాయకులతో కలిసి కాలనీలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు.దాదాపు వెయ్యి కుటుంబాలు నివసిస్తున్న ఈ కాలనీలో రోడ్లు, స్ట్రీట్ లైట్లు, తాగునీరు మరియు డ్రైనేజీ వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రత్యేకంగా కాలనీలో ఉన్న రోడ్డు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద హామీ ఇచ్చారు. అలాగే కాలనీ ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాయకులు బెంబెడి బుచ్చిరెడ్డి, ధర్మారెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, కామేశ్వరరావు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హరీష్ రావు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి

**విజేత చొప్పదండి :** హరీష్ రావు లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు అయినటువంటి మా రాహుల్ గాంధీ కి లేఖ రాయడం చాలా విడ్డూరంగా ఉంది, అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విజేత పత్రిక ముఖంగా ఘాటుగా స్పందించారు హరీష్ రావు మాటలకు ప్రజలంతా నవ్వుకుంటున్నారు అని కొత్తగా రాజ్యాంగం గురించి, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడేంత స్థాయి లేదు హరీష్ రావు కి. 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు, ఎంతమంది ఎమ్మెల్యేలను మీ పార్టీలోకి చేర్చుకున్నరు రాజ్‌భవన్ వేదికగా మీరు ఎన్ని దారుణాలు నడిపించారు అసెంబ్లీ వేదికగా ఎన్ని విలీనాలు చేసారో తెలంగాణ ప్రజలు ఇంకా మర్చిపోలేదు అని అన్నారు హరీషరావు మీరంత ఈజీగా మర్చిపోయినా, మీరు చేసినటువంటి దారుణాలు, తెలంగాణ ప్రజలంతా ఈజీగా మర్చిపోలేదు. ఆరోజు తెలుగుదేశం పార్టీలో గెలిచినటువంటి తలసాని శ్రీనివాస్ యాదవ్ ని మీరు రాజ్‌భవన్ కు తీసుకొచ్చి, ఆరోజు గవర్నర్ చేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించినటువంటి నీచ చరిత్రమీది . సవితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ లెజిస్లేటర్ గా ఉంటే ఆమెతో మంత్రి ప్రమాణ స్వీకారం చేయించినటువంటి చరిత్ర ఇది హరీష్ రావు . మీరు ప్రజాస్వామ్యం గురించి, రాజ్యాంగం గురించి మాట్లాడటం, దయ్యాలు వేదాలు వల్లించేటట్టు ఉంది. ప్రతి ఒక్కరు, చిన్న పిల్లలు కూడా నవ్వుకునే పరిస్థితి వచ్చింది. ఎందుకంటే హరీష్ రావు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం ఏంది? హరీష్ రావు రాజ్యాంగం గురించి మాట్లాడటం ఏంది? అని చెప్పి ఇలా తెలంగాణ ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. హరీష్ రావు కి నేను ఒక్కటే సూటిగా క్వశ్చన్ చేస్తున్నా: మీరు 10 సంవత్సరాలు ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలను చేసుకున్నారు, కమ్యూనిస్ట్ పార్టీ ఎమ్మెల్యేలని చేర్చుకున్నారు, బీఎస్పీని ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను దాదాపు 60 మందిని మీరు ఎలా లోబల్చుకున్నారు ఎలా ప్రలోభ పెట్టారు తెలంగాణ ప్రజలందరికీ తెలుసు అని చొప్పదండి ఎమ్మెల్యే


మేడిపల్లి సత్యం హరీష్ రావు లేఖపై ఘాటుగా స్పందించారు

## గృహ వంట గ్యాస్ ను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలో గృహ వంట గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేస్తామని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. గృహ అవసరాలకు అందజేస్తున్న వంట గ్యాస్(డొమెస్టిక్ ఎల్పీజీ) ను వాణిజ్య అవసరాలకు వినియోగించినట్లయితే సంబంధిత వారిపై పోలీస్ కేసులు నమోదు చేయబడతాయని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం తన కార్యాలయ చాంబర్‌లో గ్యాస్ వినియోగం, సరఫరా పరిస్థితులపై పౌర సరఫరాల శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గృహ వినియోగం కోసం అందించే గ్యాస్ లిండర్లను హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ బండ్లు వంటి వాణిజ్య కార్యకలాపాల్లో ఉపయోగించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రత్యేకంగా హోటళ్లు,బయట నిర్వహించే టిఫిన్ బండ్లు మరియు ఇతర వాణిజ్య స్థావరాల్లో గ్యాస్ వినియోగంపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని సూచించారు. గృహ గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు తేలితే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని పోలీస్ కేసులు నమోదుచేయాలనిఅధికారులను ఆదేశించారు.పౌర సరఫరాల శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి గ్యాస్ సరఫరా వ్యవస్థ పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## వలస ఆదివాసీ గ్రామం నీలాద్రి పేట గండి లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పర్యటన

### వలస ఆదివాసీ గ్రామస్తులకు సోలార్ లైట్ల పంపిణీ





**విజేత,, పినపాక :** కరకగూడెం మండలం లోని ఆదివాసి గ్రామామైన నీలాద్రి పేట గండి లో శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామం లో వెలుగులు నింపేందుకు సోలార్ వీధి దీపాలను పంపిణీ చేశారు. అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వలస ఆదివాసి గ్రామాలైన అశ్వరావు పాడు, నీలాద్రి పేట గండి గ్రామంలోని యువకులకు వాలీబాల్ కిట్లను అందజేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. అంతేకాకుండా ఆదివాసీ మహిళలకు చీర లను అందజేసి హుందాగా జీవించాలని కోరారు. అదే గ్రామానికి చెందిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కూలీ పనులకు వెళ్లకుండా రోజు స్కూల్ కి వెళ్లి బాగా చదువుకోవాలని చెప్పారు. ఆశ వర్కర్ గా చేస్తున్న మహిళ చదువును మధ్యలోనే మానేసిన విషయం తెలుసుకొని ఏడుల్లా బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు, స్థానిక ఎస్ఐ నాగేశ్వర రావు లను మళ్ళీ ఆ మహిళ చదువుకునేలా ఏర్పాటు చేయాలని వారిని ఆదేశించారు. మణుగూరు కు చెందిన డాక్టర్స్ శశిధర్, బాలకృష్ణ, జయశ్రీ,స్థానిక డాక్టర్ రవి తేజ, ఉమా మహేశ్వర రావు లను సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఓఎస్డి నరేందర్, డిఎస్పీ రవీందర్ రెడ్డి, స్థానిక సీఐ వెంకటేశ్వర రావు ఎస్ ఐ నాగేశ్వర రావు పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## యూనిస్ ఎలక్ట్రిక్ వాహన షోరూంను ప్రారంభించిన సత్తుపల్లి ఎమ్మెల్యే



**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణంలో యూనిస్ కన్సల్టెన్సీ వారిచే నూతన ఎలక్ట్రిక్ వాహన షోరూం ను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్,15 వ వార్డు కౌన్సిలర్ దూదిపాల రాంబాబు,16 వ వార్డు కౌన్సిలర్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు,కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, యూనిస్, అభిద్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన



**విజేత,బాల్కొండ :** అనుకోకుండా జరిగే అగ్ని ప్రమాదాలను అరికట్టడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణపై బాల్కొండ మండల కేంద్రంలోని మదర్ థెరిస్సా హైస్కూల్లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన శిబిరము జరిగింది. ఈ సందర్భంగా బాల్కొండ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ టి హరికృష్ణ విద్యార్థులను అగ్ని ప్రమాదాలపై చైతన్యం చేస్తూ మాట్లాడారు. హఠాత్తుగా వంటగదిలో సిలిండర్లు మంటలు వ్యాపిస్తే పాటించాల్సిన జాగ్రత్తలు, కరెంటు షార్ట్ సర్క్యూట్ జరిగే విపత్తులను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు తమతోపాటు తమ పేరెంట్స్ ని, చుట్టుపక్కల వారిని అగ్ని ప్రమాదాలపై మన కల్పించడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ టెక్నో ఫైర్ ఫైటర్ రాజశేఖర్, ఫైర్ ఫైటర్లు హనుమాన్ చారి, హరీష్, పాఠశాల కరస్పాండెంట్ కె రామలక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడను ప్రగతి పథంలో నిలుపుదాం

### తొలి మున్సిపల్ సమావేశంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్



**విజేత మరిపెడ :** నూతనంగా ఏర్పడిన మున్సిపల్ పాలకవర్గం మరిపెడ పట్టణ అభివృద్దే ధ్యేయంగా కృషిచేయాలనీ డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రాం చంద్రు నాయక్ అన్నారు.శుక్రవారం మరిపెడ లో మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన తొలి సర్వసభ్య సమావేశానికిముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలకవర్గం చిత్తశుద్ధితో పనిచేసి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, ప్రజల మన్ననలను పొందాలన్నారు. ప్రధానంగా పారిశుధ్యం, త్రాగునేరు, వీధి దీపాల సమస్యలను అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించాలని సూచించారు.రానున్న వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు.చైర్ పర్సన్ కు వార్డు సభ్యులందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విజయానంద్, మేనేజర్ శ్రీనివాస రావు, కౌన్సిలర్లు జాటోతు సురేష్, మెరుగు రాము, తిరుపతి,రమేష్, నీలా లచ్చిరామ్, ,కాంతమ్మ కరణ్ సింగ్ , రాములు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు బరోసా( బందు ) నిధులు వెంటనే విడుదల చేయాలి

### సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



**విజేత చేవెళ్ల :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా రెండవ విడత డబ్బులు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ విడత రైతు భరోసా డబ్బులు రాక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు రైతులకు అనేక హామీలు ఇచ్చిందని కనీసం సరైన సమయంలో రైతు భరోసా నిధులు కూడా ఇవ్వకపోవడం రైతులను మోసం చేయడమే అని అన్నారు వెంటనే రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆందోళన చేస్తామని అన్నారు ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు మినహా ఏ హామీ నిలబెట్టుకోవడం లేదని అన్నారు

## చేవెళ్ల 12వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



**విజేత,చేవెళ్ల :** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశం 12వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో కౌన్సిలర్ అతెల్లి మనీషా అనంతరెడ్డితో కలిసి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించి వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కార్మికులతో తొలగింపజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి మాట్లాడుతూ... పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దని కోరారు. పరిశుభ్రతపై ప్రజలు అవగాహనతో సహకరిస్తేనే పట్టణం స్వచ్ఛంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు బండారు శైలజ ఆగి రెడ్డి, మద్దెల శ్రీనివాస్, కృష్ణా నాయక్, వార్డు ఆఫీసర్ చంద్రకాంత్, భాజపా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, అశోక్, గణేష్, ప్రశాంత్ రెడ్డి, కాలనీ వాసులు టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, సాయి కిరణ్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలి: సిపిఎం డిమాండ్

### గ్యాస్ బండలతో వినూత్న నిరసన.. సామాన్యుడిపై భారం మోపడం తగదు



**విజేత :?రఘునాథపల్లి:** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెనుభారంగా మారాయని, తక్షణమే ఈ ధరలను తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు: మహిళలకు ఇచ్చే కానుక ఇదేనా?: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్యాస్ ధరలు పెంచి కేంద్రం మహిళలకు 'విషపు కానుక' ఇచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు. ధరల మోత: గృహ వినియోగ సిలిండర్‌పై రూ. 60, వాణిజ్య సిలిండర్‌పై రూ. 115 పెంచి సామాన్యుడి నడ్డి విరిచారని మండిపడ్డారు. కార్పొరేట్ సేవలో కేంద్రం: రెక్కాడితే గాని డొక్కాడని పేదల కష్టార్జితాన్ని దోచి, అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. వ్యతిరేక విధానాలు: ఇప్పటికే నల్ల చట్టాలతో రైతులను, లేబర్ కోడ్‌లతో కార్మికులను ఇబ్బందులకు గురిచేసిన కేంద్రం.. ఇప్పుడు గ్యాస్ ధరల పెంపుతో సామాన్యుల బతుకులను ఛిద్రం చేస్తోందని విమర్శించారు. "మునిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా" ప్రజల పరిస్థితి తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ధరలు: అంతర్జాతీయంగా ఇంధన ధరలు తగ్గుతున్నా, దేశంలో మాత్రం ఎందుకు పెంచుతున్నారని ఆయన ప్రశ్నించారు.

**హెచ్చరిక:**

కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పెంచిన ధరలను తగ్గించకపోతే, పేద ప్రజలను సమీకరించి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

**పాల్గొన్న వారు:**

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పొదల నాగరాజు, కడారి ఐలయ్య, సాగ యాదగిరి, కాసాని పుల్లయ్య, నామాల యాదగిరి, కడారి అంజయ్య, మామిడాల సిద్ధులు, రాధా, లక్ష్మి, అనిత, కందుల లింగయ్య, తోటకూరి అనిల్, సాగ సాంబరాజు, పులిగిల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయండి

### మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



**విజేత,చొప్పదండి :** చొప్పదండి మండలం పరిధిలోని పదవ తరగతి విద్యార్థు లు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి విజేత పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసి చూపించే సమయం ఇదే అని మీ మీ జ్ఞానాన్ని మీ మీద మీకున్న నమ్మకాన్ని పరీక్షించుకొనే సమయం రానే వచ్చిందని పరీక్షలను రాయడానికి మనోధైర్యంతో ముందడుగు వేయాలని అన్నారు అలాగే ఇన్ని రోజుల కష్టానికి తగిన ఫలితం దక్కబోతుందని మీప్రిపరేషన్ మీద ఎటువంటి అధైర్యానికి లోను కాకుండా ఈ పరీక్షల్లో సాధించబోయే గెలుపు మీరు భవిష్యత్తులో సాధించబోయే ఎన్నో విజయాలకు మొదటి మెట్టు అని పదవ తరగతి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు

## పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన కర్నే రవి



**విజేత,, పినపాక :** పినపాక నియోజకవర్గంలో మార్చి 14 శనివారం నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ శుభాకాంక్షలు తెలిపారు. వీధుల్లో మాట్లాడిన ఆయన, విద్యార్థులు భయపడకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. ఒత్తిడికి లోనవకుండా ప్రశాంతంగా రాసి మంచి ఫలితాలు సాధించడం కోసం కృషి చేయాలని, అలాగే తమ పాఠశాలలకు, తల్లిదండ్రులకు గౌరవం తెచ్చుకోవాలని కోరారు. పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతుండడంతో, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు పరీక్షకు అనుమతి ఉండదని ఆయన గుర్తు చేశారు. అలాగే, పరీక్షల సమయంలో విద్యార్థులకు లిఫ్ట్ లేదా డ్రాప్ అవసరమైతే ప్రజలు సహాయం చేయాలని కర్నే రవి విజ్ఞప్తి చేశారు. చిన్న సహాయం కూడా విద్యార్థులందరికీ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

## ప్రతిభ ను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు

### జె వి వి తెలంగాణ స్టేట్ కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్



**విజేత, పినపాక :** విద్యార్థుల్లో ప్రతిపను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు ఎంతగానో తోడ్పడతాయని జన విజ్ఞాన వేదిక తెలంగాణ స్టేట్ కల్చరల్ సెక్రెటరీ లింగంపల్లి దయానంద్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఎస్సి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎక్సలెంట్ పైలెట్ కాలనీ మణుగూరులో వారికి జ్ఞాపికలను సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాడుతూనే, వారి ప్రతిభకు పదను పెట్టే టాలెంట్ టెస్ట్ లు ఎస్ఎఫ్ఐ నిర్వహించడం అభినందనీయమని బాధ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బాధ్యులు మదాసు .అఖిల్ మాట్లాడుతూ. ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టి, ఆహ్లాదభరితమైన వాతావరణంలో పరీక్షలు రాసేందుకు ఈ టెస్టులు ఉపయోగ పడతాయన్నారు.ఫస్ట్ ప్రైజ్ ఎక్సలెంట్ పైలెట్ కాలనీ ఫస్ట్ ప్రైస్ విన్నర్ వి. అన్వేష, సెకండ్ ప్రైజ్ ఏ. అంశిక ఎండి. రిదా తహసీన్, థర్డ్ ప్రైస్ వి. కార్తీక్ శ్రీ విజ్ఞాన స్కూల్. ఏ.జస్వంత్ అరుణోదయ విద్యాలయం. కే. సుచిత జడ్పీ. పి.హెచ్.ఎస్ గర్ల్స్ స్కూల్ ఈ కార్యక్రమంలో మనోజ్ .తేజ హర్ష. ప్రేమ్. చరణ్. అజిస్. మనోజ్ కుమార్. జై చరణ్ . నీరజ్ . రోహిత్ . వర్ధన్.పాల్గొన్నారు.ంది

## రహదారి నిర్మాణ పనులను పర్యవేక్షించాలి

### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**విజేత,(తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:**మండలంలో వివిధ గ్రామాల్లో చేపట్టిన రహదారుల నిర్మాణంలో నాణ్యత లోపాలు లేకుండా పనులను స్థానిక ప్రజలు పర్యవేక్షించాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. వివిధ గ్రామాల్లో చేపట్టిన రహదారుల నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధులతో జగన్నాధపురం నుంచి వెంకటరావుపాలెం వరకు ఒక కోటి 72 లక్షల రూపాయల వ్యయంతో రహదారి నిర్మాణం చేపట్టమన్నారు. వాటితో పాటు దండగర్ర,కొండ్రుపోలు గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం పనులను పరిశీలించారు. ఆయనతోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**విజేత పోలవరం :** పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించేందుకు పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్‌తో కలిసి ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకొని, పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారులు ఎమ్మెల్యేకు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన ప్రస్తుత పరిస్థితులు, జరుగుతున్న పనుల పురోగతి, భవిష్యత్తు కార్యాచరణపై వివరంగా వివరించారు. ముఖ్యంగా స్పిల్‌వే, గేట్ల అమరిక, కాలువల నిర్మాణం, మరియు మిగిలిన పనులపై చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఎమ్మెల్యే ఈ పనులను సమీక్షిస్తూ నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రాజెక్టుగా నిలుస్తుందని అన్నారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు తాగునీటి అవసరాలను కూడా తీర్చగల గొప్ప ప్రాజెక్టు ఇదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఎన్నో సంవత్సరాల కల అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన నిధులను సమకూర్చి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి రాష్ట్ర ప్రజలకు అంకితం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు రాష్ట్రంలోని అనేక జిల్లాలకు సాగునీరు అందుతుందని, రైతులకు ఇది ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి అందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం టిడిపి మండల అధ్యక్షులు మంగిన కొండ, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఏరియా ఆసుపత్రిలో ఏసీబీ దాడులు...

## మెడికల్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులపై భారీ పెండింగ్





**విజేత మెదక్ :** మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెడికల్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లుల వ్యవహారంలో అనుమానాస్పద పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అకస్మాత్తుగా సోదాలు నిర్వహించారు. ఆసుపత్రిలో మెడికల్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన బిల్లులు పెద్ద సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయనే సమాచారంతో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టడం జిల్లాలో సంచలనంగా మారింది. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ఆసుపత్రికి చేరుకుని సంబంధిత కార్యాలయాల్లో రికార్డులు, బిల్లులు, ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో మెడికల్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లుల ప్రాసెసింగ్ విషయంలో అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. ప్రాథమికంగా పరిశీలించిన వివరాల ప్రకారం మెడికల్ అధికారి లతీఫ్ ముజేద్దీన్ వద్ద వెయ్యికి పైగా మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రిలో మెడికల్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లుల చెల్లింపుల ప్రక్రియ సరిగా జరగలేదనే అనుమానం వ్యక్తమవడంతో తమకు సమాచారం అందిందని తెలిపారు. ఆ సమాచారాన్ని ఆధారంగా చేసుకుని మెదక్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు వెల్లడించారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం ఇప్పటివరకు సుమారు 100 బిల్లులు మాత్రమే చెల్లించబడగా మిగతా బిల్లులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉండటం గమనించామని చెప్పారు. ఉద్యోగులు, పింఛనుదారులు, ఇతర లబ్ధిదారులు సమర్పించిన మెడికల్ బిల్లులు వేల సంఖ్యలో పెండింగ్‌లో ఉండటం గమనించడంతో ఈ విషయంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా ఆసుపత్రి కార్యాలయంలోని సంబంధిత రికార్డులు, ఫైళ్లు, బిల్లుల వివరాలను సేకరించి అధికారులు పరిశీలించారు. అలాగే సంబంధిత సిబ్బందిని ప్రశ్నించి బిల్లులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయనే అంశంపై వివరణలు తీసుకున్నారు. కొన్ని పత్రాలు కూడా పరిశీలన కోసం స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. మెడికల్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు చాలా కాలంగా క్లియర్ కాకపోవడంతో అనేక మంది ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది. బిల్లుల చెల్లింపులో ఆలస్యం ఎందుకు జరుగుతుందన్న అంశంపై అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఈ దాడుల అనంతరం ఏసీబీ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తామని తెలిపారు. అవసరమైతే తదుపరి చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని చెప్పారు. మెదక్ ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఈ ఆకస్మిక ఏసీబీ దాడులు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లుల వ్యవహారంపై ఏసీబీ అధికారులు దృష్టి సారించడంతో భవిష్యత్తులో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# సీ బి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు అందజేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**విజేత జీలుగుమిల్లి :** పోలవరం నియోజకవర్గంలోని పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేలా ప్రోత్సహించేందుకు సీబీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పరీక్ష కిట్లను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం అందజేశారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు మరియు ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 2,555 మంది పదవ తరగతి విద్యార్థులకు ఈ పరీక్ష కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులకు పరీక్ష కిట్లను అందజేశారు. అనంతరం నూతిరామన్నపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నేరుగా విద్యార్థులకు పరీక్ష కిట్లను పంపిణీ చేసి వారికి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆశీర్వదించారు. విద్యార్థులకు అందజేసిన పరీక్ష కిట్లలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్‌లు, షార్పెనర్, జామెంట్రీ బాక్స్ వంటి పరీక్షలకు అవసరమైన అన్ని సామగ్రి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కిట్లు విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవడం ద్వారా తమ కుటుంబానికి, సమాజానికి గౌరవం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యకు అత్యంత ప్రాధాన్యం ఉందని, ప్రతి విద్యార్థి మంచి లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం కూడా విద్యార్థుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదివి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు సమాజం అందరూ కలిసి వారికి మార్గనిర్దేశం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోలవరం నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తూ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ పథకం మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం





**విజేత జీలుగుమిల్లి :** అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ పథకంలో భాగంగా మూడో విడత నిధులను పోలవరం నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాలకు చెందిన రైతులకు మొత్తం 19 కోట్ల 40 లక్షల రూపాయల విలువైన చెక్కులను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందుతున్నదని పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు తోడ్పాటుగా నిలుస్తూ అన్నదాత సుఖీభవ వంటి కార్యక్రమాల ద్వారా రైతుల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. పోలవరం నియోజకవర్గంలోని ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా తాను కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి మంచి దిగుబడులు సాధించాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైగర్ చైర్మన్ బొరుగుల శ్రీనివాసులు, అగ్రికల్చర్ ఏడి బుచ్చిబాబు, ఏవోలు పోసే రావు బాలాజీ, బీజేపీ గిరిజన మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, టీడీపీ అధ్యక్షుడు మంగిన కొండ, ఐటీ వింగ్ కోఆర్డినేటర్ ఏ.వి, ఏ.ఎం.సి డైరెక్టర్ స్వాతి, కూటమి నాయకులు కరిబెండి నాగరాజు, పాదం ప్రసాద్, చీకట్ల సాయి, తెలగం శెట్టి రాంప్రసాద్, సీత, కొణతాల ప్రసాద్ తదితర కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి ఆటోలో జనాన్నిఏకిస్తే చర్యలు తప్పవని సూచించిన ఎస్ ఐ వి.క్రాంతికుమార్



**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రోజు రోడ్డుపై ఓవర్ లోడ్‌గా రోజువారి కూలీ మహిళలను తీసుకెళ్తున్న ఆటోలను పోలీసులు ఆపి తనిఖీలు నిర్వహించారు. ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై కౌన్సిలింగ్ చేయడం జరిగింది. అనుమతించిన సంఖ్యకు మించి ప్రయాణికులను ఎక్కించకూడదని సూచించారు. అదేవిధంగా రోజువారి కూలీ మహిళలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



**విజేత కుకునూరు :** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కుకునూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని వాటర్ ప్యూరీ పై వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములి శెట్టి నాగేశ్వరరావు (నాగు ) మరియు జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ చేతుల మీదుగా వాటర్ ప్యూరి పై వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం జరిగింది ఈ ప్రారంభోత్సవానికి కుక్కునూరు ఉప సర్పంచ్ పిచ్చుక రాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు జనసేన పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అదేవిధంగా టెన్త్ క్లాస్ విద్యార్థులకు తెలుగుదేశం మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు మరియు జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములి శెట్టి యుగంధర్ చేతుల మీదుగా హాల్ టికెట్ విద్యార్థులకు ఇవ్వడం జరిగింది

# నేటి నుండి యస్.యస్.సి వార్షిక పరీక్షలు ప్రారంభం

## ఏర్పాట్లు పూర్తి చేసిన విద్యాశాఖ అధికారులు.

## అరగంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచన



**విజేత, సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల వ్యాప్తంగా నేటి నుండి 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పదో తరగతి పరీక్షల నిమిత్తం విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9.33 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది అని విద్యార్థులు అర గంట ముందు గానే (ఉదయం 8.30 గంటల వరకు)పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవాలని అధికారులు తెలిపారు.సత్తుపల్లి మండల వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు మండలంలో 6 సెంటర్లు కేటాయించారు. సత్తుపల్లి పట్టణంలోని జ్యోతి నిలయం పాఠశాలలో 119 మంది, సత్తుపల్లి ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు 280 మంది, సత్తుపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు 190 మంది, ప్రైవేట్ విద్యార్థులు 35 మంది,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సత్తుపల్లి నందు 285 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్టీఆర్ నగర్ సత్తుపల్లి నందు 180 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగారం నందు 144 మంది మొత్తం 1233 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు మండల వ్యాప్తంగా రాయబోతున్నారని ఎంఈఓ రాజేశ్వరరావు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పాపన్నపేట ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి బుక్స్-ఫర్నిచర్ అందజేత






**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట ఉన్నత పాఠశాల గ్రంధాలయానికి మెదక్ పట్టణానికి చెందిన సత్య సాయిబాబా సేవా సమితి వారు 15 కుర్చీలు, 160 పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి బాబా సేవా సమితి బాధ్యులు సాయి బాబా ,లక్ష్మీ ప్రసన్న , నగేష్ , ఇంద్రాణి , కరుణ పాల్గొన్నారు సత్యసాయి సేవా సమితి వారికి పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

## ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక ఎమ్మెల్యే



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ లోని మసీదులో ముస్లిం సోదరులకు నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు పవిత్ర మాసమని పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సోహెల్ సెట్, కౌన్సిలర్ ముజాహిద్, సందాని, సీనియర్ నాయకులు గౌస్ సెట్, అసద్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్

## ఎస్సై శ్రీనివాస్ గౌడ్



**విజేత,పావన్నపేట :** నేడి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాబోతున్నందున, కేంద్రాల వరిధీలో 163 బీఎన్ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుందని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఆరు పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతు పరీక్ష కేంద్రాల నుండి 100 మీటర్ల వరకు ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాల్సిందిగా నోటీసులు అందజేసినట్లు తెలిపారు. ఆ ప్రాంతంలో వ్యక్తులు గుమిగూడ వద్దని చెప్పారు. విద్యార్థులు ఆందోళన వీడి, ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు.

**డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం**

డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై కోరారు.పలు గ్రామాల్లో ఆయన అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు చిన్నప్పటి నుండి విద్యార్థులు మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను తెలుసుకోవాలని కోరారు. తల్లి దండ్రులకు కూడా అవగాహన కలిపించాలని కోరారు.

# అశ్వరావుపల్లిలో ఘనంగా ‘స్వయం పాలన’ దినోత్సవం

## ఉపాధ్యాయులుగా మారి అలరించిన విద్యార్థులు

## ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ శ్రీమతి పొన్నగంటి చైతన్యరాజు



**విజేత : రఘునాథ్ పల్లి:** రఘునాథపల్లి మండలంలోని ?అశ్వరావుపల్లి, స్థానిక గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ‘స్వయం పాలన దినోత్సవం’ వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో, ఘనంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ( హెచ్‌ఎం ) శ్రీ భద్రు గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రల్లో ఒదిగిపోయి విద్యాబోధన చేశారు. బాధ్యతలు నెరవేర్చిన చిన్నారులు: ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థిని పొన్నగంటి శ్రీలాస్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా ( హెచ్ ఎం ) బాధ్యతలు స్వీకరించి పాఠశాల నిర్వహణను పర్యవేక్షించారు. అలాగే విద్యార్థులు సుహాసిని, హయతీ, వర్షిత్ తదితరులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి అందరినీ మెప్పించారు. తమకు కేటాయించిన బాధ్యతలను వారు చాలా చక్కగా నిర్వహించి ప్రశంసలు అందుకున్నారు. బహుమతుల ప్రధానం: ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి పొన్నగంటి చైతన్యరాజు గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యార్థుల ప్రతిభను చూసి ముగ్ధులైన ఆమె, ఉపాధ్యాయ పాత్రలు పోషించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేసి వారిని అభినందించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో (ఏ.ఏ పి.సి. ) చైర్మన్ లలిత గారు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారుల ప్రదర్శనలు చూసి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు పార్థివ దేహానికి డిజిపి నివాళులు



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు మరణించిన విషయం తెలుసుకున్న డిజిపి బత్తుల శివధర్ రెడ్డి శుక్రవారం ఇబ్రహీంపట్నం చేరుకొని కొండిగారి రాములు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మహేశ్వరం జోన్ డిసీపీ సత్యనారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు, ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 10 వ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థికి ఆల్ ది బెస్ట్

బీవీవీజీ, ఫౌండేషన్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్



**విజేత తాండూరు :** నేటి నుండి జరగనున్న 10 వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులకు తాండూరు సీనియర్ నాయకులు బీవీవీజీ, ఫౌండేషన్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్ శుక్రవారం ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్క విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా, ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాయాలని సూచించారు. పరీక్షలకు ముందు సరైన ప్రణాళికతో చదవడం, సమయపాలన పాటించడం చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఇప్పటివరకు చేసిన చదువుపై నమ్మకం ఉంచి ప్రశాంతంగా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ వారికి అనుకూలమైన వాతావరణం కల్పించాలని కోరారు.

# ల్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకంలో ఎవరైనా డబ్బులు తీసుకుంటే చర్యలు

94 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన

తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**విజత తాండూరు :** బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం బషీరాబాద్ మండలానికి చెందిన 94 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన తాండూరుఎమ్మెల్యే ఈ సందర్భంగాఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూపేదింటి ఆడబిడ్డలకు ఈ పథకం వరం లాంటిది. ప్రభుత్వ పథకాలు లబ్దిపొందే లబ్ధిదారులు ఎవ్వరికి నయాపైసా ఇవ్వొద్దు.ఎవరైనా డబ్బులు అడుగుతే స్వయంగా నాకు కాల్ చేయండి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తున్న రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్ (తోఫా) లను పేద మధ్యతరగతి బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ముస్లిం కుటుంబాలకు ఆనందంగా రంజాన్ పండుగ జరుపుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ రంజాన్ తోఫాను ప్రజా ప్రతినిధులతో కలిసి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది, రంజాన్ పండుగ సందర్భంగా ఈనెల 16న సోమవారం తాండూర్ పట్టణంలో క్లాసిక్ గార్డెన్లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందుకు అందరిని ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, తాసిల్దార్ సహిదా బేగం, ఏఎంసి వైస్ చైర్మన్ చందర్ నాయక్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సంపత్ కుమార్,ఉప తాసిల్దార్ రుక్సానా బేగం, ఆర్ఐ నాగార్జున రెడ్డి, ఎమ్మార్వో సిబ్బంది,వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు,అధికారులు, నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గణపురం నూతన ఎస్సైనీ మర్యాదపూర్వకంగా కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



**విజేత, గణపురం :** గణపురం మండల ఎస్సైగా నూతన పదవి బాధ్యతలు చేపట్టిన బోరగాల అశోక్ నిశాలువాకప్పిమర్యాద పూర్వకంగా కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి బాబు మాదిగ, అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దూడపాక పున్నం మండల నాయకులు చిలువేరు ఉదయాకర్ ఎడ్ల సదానందం కొంపెల్లి సాంబయ్య పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే డేటా ఎంట్రీ బిల్లు మంజూరు చేయించండి

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి

జంగం రాజశేఖర్ వినతి పత్రం అందజేత



**విజేత తాండూరు :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో రైతు వేదిక నందు శుక్రవారం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు డేటా ఎంట్రీ బిల్లులు మంజూరు చేయించాలని జంగం రాజశేఖర్ వినతి పత్రం అందించడం జరిగింది, గత సంవత్సరం నవంబర్ నెలలో కుటుంబ సమగ్ర సర్వే డేటా ఎంట్రీ బిల్లు 57 మందికి ఇవ్వవలసి ఉంది గత ఏప్రిల్ నెలలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించాం ఇప్పటివరకు ఎలాంటి డేటా ఎంట్రీ బిల్లు మంజూరు. కాలేదని శుక్రవారం ఎమ్మెల్యే కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే స్పందించి పై అధికారులకు ఫోన్ చేసి మీ బిల్లులు వచ్చేటట్లు చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందని రాజశేఖర్ తెలిపారు.

# 10వ తరగతి విద్యార్థులందరికీ ఆర్థిక శుభాకాంక్షలు

స్ఫూర్తి ఆర్గనైజేషన్ జెంట్ సెక్రెటరీ దానప్ప గారి చంద్రశేఖర్

ఎస్ఎస్సి విద్యార్థులందరూ ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలి



**విజేత మహేశ్వరం :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి (ఎస్ఎస్సి) పరీక్షలకు హాజరుకాబోతున్న లక్షలాది మంది విద్యార్థులకు తెలంగాణ సామాజిక స్ఫూర్తి ఆర్గనైజేషన్ జెంట్ సెక్రెటరీ దానప్పగారి చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తుకు తొలి మెట్టైన ఈ పరీక్షలను ప్రతి విద్యార్థి ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని సూచించారు. భయం,ఆందోళన, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు తమలోని ప్రతిభను నమ్ముకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు. పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తైన నేపథ్యంలో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉజ్వల భవిష్యత్తుకు ముందడుగు వేయాలని తెలంగాణ స్ఫూర్తి ఆర్గనైజేషన్ జెంట్ సెక్రెటరీ తెలిపారు,

# పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులందరికీ పోలీసుల శుభాకాంక్షలు.



**విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు జారీ చేశారు విద్యార్థులందరూ కూడా 365 రోజులు ఎంతో కష్టపడి చదువుకున్న చదువును శనివారం నుంచి జరిగే పదో తరగతి పరీక్షలలో ఆ మూడు గంటల్లోనే ప్రజెంట్ ఇవ్వాల్సి ఉంటుంది. కాబట్టి విద్యార్థులు అందరూ కూడా ధైర్యంగా కాన్ఫిడెంట్గా ప్రశాంతమైన వాతావరణంలో ఎగ్జామ్స్ రాసి మంచి ఫలితాలు సాధించాలని రామకృష్ణాపూర్ పోలీసులు కోరుచున్నారు. పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.పట్టణ పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు. రామకృష్ణాపూర్ పరిధిలోని తవక్కల్ హై స్కూల్, బి. ఎల్ ఆల్ఫాన్సా కాన్వెంట్ హై స్కూల్ పరీక్ష కేంద్రాల్లో 14 మార్చి నుంచి ఏప్రిల్ 16 2026 వరకు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్సై తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని ఎస్సై శ్రీధర్ ఆదేశించారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని పట్టణ ఎ.స్సై హెచ్చరించారు.

# అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ పథకం మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం



**విజేత జీలుగుమిల్లి :** అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ పథకంలో భాగంగా మూడో విడత నిధులను పోలవరం నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాలకు చెందిన రైతులకు మొత్తం 19 కోట్ల 40 లక్షల రూపాయల విలువైన చెక్కులను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందుతున్నదని పేర్కొన్నారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు తోడ్పాటుగా నిలుస్తూ అన్నదాత సుఖీభవ వంటి కార్యక్రమాల ద్వారా రైతుల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. పోలవరం నియోజకవర్గంలోని ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా తాను కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి మంచి దిగుబడులు సాధించాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైగర్ చైర్మన్ బొరుగుల శ్రీనివాసులు, అగ్రికల్చర్ ఏడి బుచ్చిబాబు, ఏవోలు పోసే రావు బాలాజీ, బీజేపీ గిరిజన మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, టీడీపీ అధ్యక్షుడు మంగిన కొండ, ఐటీ వింగ్ కోఆర్డినేటర్ ఏ.వి, ఏ.ఎం.సి డైరెక్టర్ స్వాతి, కూటమి నాయకులు కరిబెండి నాగరాజు, పాదం ప్రసాద్, చీకట్ల సాయి, తెలగం శెట్టి రాంప్రసాద్, సీత, కొణతాల ప్రసాద్ తదితర కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# జస్ట్ ఒక్క మిస్డ్ కాల్‌తో ఇంటికే గ్యాస్ సిలిండర్.. ఇవి పక్కా తెలుసుకోండి..





గ్యాస్ సిలిండర్ అయిపోవస్తుందా? బుక్ చేయాలంటే ఏజెన్సీకి వెళ్లాలా లేక లైన్లో వేచి ఉండాలా అని ఆలోచిస్తున్నారా? అయితే మీకో గుడ్ న్యూస్. ఇప్పుడు మీ స్మార్ట్‌ఫోన్ ద్వారా కేవలం ఒక్క నిమిషంలో గ్యాస్ రీఫిల్ ఆర్డర్ చేయవచ్చు. ఇండేన్, భారత్ గ్యాస్, హెచ్‌పీ ఇలా ఏదైనా సరే.. వాట్సాప్ నుంచి మిస్డ్ కాల్ వరకు గ్యాస్‌ను ఈజీగా బుక్ చేసుకోవచ్చు.ఒకప్పుడు గ్యాస్ సిలిండర్ బుక్ చేయాలంటే గ్యాస్ ఏజెన్సీ చుట్టూ తిరగాలి లేదా గంటల తరబడి ఫోన్ లైన్ కోసం వేచి చూడాలి. కానీ ఇప్పుడు రోజులు మారాయి. వినియోగదారుల సౌకర్యార్థం దేశంలోని ప్రముఖ గ్యాస్ కంపెనీలైన ఇండేన్, భారత్ గ్యాస్, హెచ్‌పీ గ్యాస్ బుకింగ్ ప్రక్రియను అత్యంత సులభతరం చేశాయి. కేవలం ఒక మిస్డ్ కాల్ లేదా వాట్సాప్ మెసేజ్‌తో మీ సిలిండర్ ఇంటికి వస్తుంది. గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోవడానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివిధ మార్గాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

**ఇండేన్ గ్యాస్**

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తన వినియోగదారుల కోసం అత్యాధునిక సేవలను అందిస్తోంది.

IVRS, SMS బుకింగ్: 77189 55555 నంబర్‌కు కాల్ చేసి మీ రిజిస్టర్డ్ మొబైల్ ద్వారా బుక్ చేసుకోవచ్చు.

వాట్సాప్ : 75888 88824 నంబర్‌కు =జుథీxూా అని మెసేజ్ పంపండి.

మిస్డ్ కాల్: 84549 55555 కు మిస్డ్ కాల్ ఇస్తే చాలు.

హెల్ప్‌లైన్: 1800 2333 555.

**భారత్ గ్యాస్**

భారత్ పెట్రోలియం తన కస్టమర్ల కోసం హలో దీూజు యాప్‌తో పాటు ఇతర సేవలను అందిస్తోంది.

IVRS నంబర్లు: 77150 12345 లేదా 77180 12345.

వాట్సాప్: 1800 224 344 నంబర్ ద్వారా బుకింగ్ సులభం.

మొబైల్ యాప్: ఎవశ్రీశ్రీశీ దీూజు యాప్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చు.

హెచ్‌పీ గ్యాస్

హిందూస్తాన్ పెట్రోలియం ఎూాూఅవ్‌అఎవ సేవ ద్వారా కస్టమర్లకు చేరువలో ఉంది.

బుకింగ్ కాల్: 77189 55555.

వాట్సాప్: 92222 01122 నంబర్‌కు మెసేజ్ చేయండి.

మిస్డ్ కాల్: 94936 02222.

హెల్ప్‌లైన్: 1800 233 3555.

**గమనించాల్సిన ముఖ్య విషయాలు..**

అధికారిక నంబర్లు లేదా మొబైల్ యాప్‌ల ద్వారా మాత్రమే బుకింగ్ చేసుకోండి. తెలియని లింక్‌లను క్లిక్ చేసి మోసపోకండి. ఒకవేళ గ్యాస్ లీకేజీ లేదా మరేదైనా ప్రమాదం జరిగితే వెంటనే జాతీయ అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ 1906కు డయల్ చేయండి. డిజిటల్ సేవలు అందుబాటులోకి రావడంతో ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా మొబైల్ ఫోన్ ద్వారా నిమిషాల్లో గ్యాస్ రీఫిల్ ఆర్డర్ చేయగలుగుతున్నారు.

# ఇరాన్‌తో యుద్ధం కోసం అమెరికా ఖజానా గుల్ల..! రోజుకు ఎంత ఖర్చు చేస్తుందో తెలుసా..?



ఇరాన్, అమెరికా--ఇజ్రాయెల్ మధ్య యుద్ధం పశ్చిమాసియాలో మరింత ఉధృతమైంది. 13వ రోజు కూడా అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై భారీ క్షిపణి, బాంబు దాడులు కొనసాగించాయి. ప్రతిగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్ తోపాటు గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతుంది. నౌకలు, నౌకాశ్రయాలను లక్ష్యంగా దాడులు కొనసాగుతున్నాయి.ఇరాన్, అమెరికా--ఇజ్రాయెల్ మధ్య యుద్ధం పశ్చిమాసియాలో మరింత ఉధృతమైంది. 13వ రోజు కూడా అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై భారీ క్షిపణి, బాంబు దాడులు కొనసాగించాయి. ప్రతిగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్ తోపాటు గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతుంది. నౌకలు, నౌకాశ్రయాలను లక్ష్యంగా దాడులు కొనసాగుతున్నాయి. ఇరాన్‌తో పోరాడేందుకు అగ్రరాజ్యం అమెరికా అత్యాధునిక ఆయుధాలను ప్రయోగిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం చేయడం అమెరికాకు ఖరీదైనదిగా కనిపిస్తోంది. ఇరాన్ ప్రతీకార దాడుల్లో అమెరికా సైనిక పరికరాలలో భారీ నష్టాలను చవిచూడటమే కాకుండా, గణనీయమైన సైనిక ఖర్చులను కూడా భరించాల్సి వస్తోంది. యుఎస్ థింక్ ట్యాంక్ సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ (CSIS) కొత్త పరిశోధన ప్రకారం, ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యకు మొదటి 100 గంటల్లో దాదాపు 3.7 బిలియన్ డాలర్లు అంటే రూ. 34,002 కోట్లు ఖర్చయింది. ఆరు రోజుల్లోనే 11 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.లక్ష కోట్లకు పైమాటే. ఖర్చయినట్లు తెలుస్తోంది. సెనేటర్లతో జరిగిన అంతర్గత సమావేశంలో రక్షణ శాఖ ఈ ఖర్చు వివరాలను అందించినట్లు యూఎస్ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అయితే, ఇది ఇంకా చాలా పెద్ద మొత్తంలో ఉండొచ్చని సెనేటర్ క్రిస్ కూన్స్ మీడియా సమావేశంలో తన అనుమానం వ్యక్తం చేశారు. CSIS పరిశోధకులు మార్క్ కాన్సియన్ మరియు క్రిస్ పార్క్ చేసిన విశ్లేషణ ప్రకారం, ఇరాన్‌పై యుద్ధం వల్ల అమెరికాకు రోజుకు దాదాపు 891.4 మిలియన్ డాలర్లు ఖర్చవుతాయి. ఈ ఖర్చులో ఎక్కువ భాగం పెద్ద మొత్తంలో ఆయుధాల వాడకం, స్టెల్త్ బాంబర్ల వంటి అధునాతన వ్యవస్థల మోహరింపు కారణంగా ఉంది. ఈ బాంబర్లను ఉపయోగించి, యునైటెడ్ స్టేట్స్ ఇరాన్‌లో భారీ దాడులను ప్రారంభించింది. దీని వలన ఇరానియన్ భూగర్భ క్షిపణి సౌకర్యాలకు గణనీయమైన నష్టం వాటిల్లింది. అయితే, ఇరానియన్ ప్రతీకార దాడులను నిరోధించడంలో యునైటెడ్ స్టేట్స్ కూడా గణనీయమైన ఖర్చులను భరించింది. యుద్ధం జరిగిన మొదటి 100 గంటల్లో ఖూ సైన్యం 2,000 కంటే ఎక్కువ భారీ ఆయుధాలను ఉపయోగించింది. ఈ ఆయుధాలను స్థిరంగా తిరిగి నింపడానికి సుమారు 3.1 బిలియన్ డాలర్లు ఖర్చవుతుందని అంచనా. ఏదైనా ఆలస్యం జరిగితే రోజుకు బిల్లు సుమారు 758.1 మిలియన్ డాలర్లు పెరుగుతుందని భావిస్తున్నారు. ఖూ సైనిక విభాగాల నిర్వహణ, మద్దతు ఖర్చుల కోసం అమెరికన్ కాంగ్రెస్ బడ్జెట్ ఆఫీస్ (CBO) అంచనాలపై వారి లెక్కలు ఆధారపడి ఉన్నాయని పరిశోధకులు చెబుతున్నారు. అధిక కార్యాచరణ టెంపో కోసం వారు సుమారు 10 శాతం అదనపు ఖర్చును కూడా జతచేయనున్నారు. అదనపు బడ్జెట్‌ను కోరుతూ వైట్‌హౌస్ త్వరలోనే కాంగ్రెస్‌కు ప్రతిపాదనలు పంపనుందని కొందరు సెనేటర్లు పేర్కొన్నారు. దాదాపు 50 బిలియన్ డాలర్ల వరకు కోరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇరాన్‌తో యుద్ధం ప్రారంభ గంటల్లో ఖర్చు చేసిన వి3.7 బిలియన్లలో, దాదాపు వి3.5 బిలియన్లు గతంలో బడ్జెట్‌లో పెట్టలేదని నివేదిక పేర్కొంది. దీని అర్థం పెంటగాన్ త్వరలో కాంగ్రెస్‌ను అదనపు నిధుల కోసం అడగాల్సి రావచ్చు. ప్రతిపక్ష డెమొక్రాట్లు యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నందున, ఈ డబ్బును ఏర్పాటు చేయడం ట్రంప్ ప్రభుత్వానికి కష్టంగా మారవచ్చు. మరోవైపు, అమెరికా రక్షణశాఖ ఇప్పటికే ఇబ్బందుల్లో ఉండగా.. ప్రస్తుత యుద్ధం వల్ల సైనిక నిల్వలు మరింత తగ్గుతాయని సెనేటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కొరత భయం.. డబ్బాలు, బకెట్లు పట్టుకుని పెట్రోల్ పంపుల వద్ద బారులు తీరిన జనం..!



మిడిల్ ఈస్ట్ యుద్ధ ప్రభావం ముడి చమురు, ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ సరఫరా మీద గట్టిగానే పడింది. దిగుమతులు తగ్గిపోవడంతో సిలిండర్ల కొరత కారణంగా రెస్టారెంట్లు, హాస్టళ్లు మూతపడ్డాయి. అటు తమిళనాడులో చెన్నైతో సహా వివిధ జిల్లాల్లోని పెట్రోల్ పంపులు భయాందోళనలో ఉన్నాయి. ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయెల్ సంయుక్త దాడి ప్రపంచ ఇంధన మార్కెట్లో తుఫాను సృష్టించింది. ప్రపంచంలోనే అత్యంత ముఖ్యమైన సముద్ర మార్గం అయిన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసి వేసింది మిడిల్ ఈస్ట్ యుద్ధ ప్రభావం ముడి చమురు, ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ సరఫరా మీద గట్టిగానే పడింది. దిగుమతులు తగ్గిపోవడంతో సిలిండర్ల కొరత కారణంగా రెస్టారెంట్లు, హాస్టళ్లు మూతపడ్డాయి. అటు తమిళనాడులో చెన్నైతో సహా వివిధ జిల్లాల్లోని పెట్రోల్ పంపులు భయాందోళనలో ఉన్నాయి. ఇరాన్‌పై అమెరికా -- ఇజ్రాయెల్ సంయుక్త దాడి ప్రపంచ ఇంధన మార్కెట్లో తుఫాను సృష్టించింది. ప్రపంచంలోనే అత్యంత ముఖ్యమైన సముద్ర మార్గం అయిన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసి వేసింది. ఇది భారతదేశంతో సహా ఆసియా దేశాలకు ముడి చమురు సరఫరాలో తీవ్ర సమస్యలను తెచ్చిపెట్టింది. దీని ఫలితంగా, సిలిండర్ల కొరత ఏర్పడింది. పెట్రోల్ -- డీజిల్‌తో సహా ఇంధన కొరత ఏర్పడవచ్చనే భయాలు ప్రజల్లో తలెత్తాయి. ప్రపంచంలోని ముడి చమురు రవాణాలో 20 శాతానికి పైగా హార్ముజ్ జలసంధి గుండా వెళుతుంది. యుద్ధ ఉద్రిక్తతల కారణంగా ఈ మార్గం మూసివేయడంతో, ముడి చమురు రవాణా చేసే నౌకలు సగంలోనే ఆగిపోయాయి. ఫలితంగా, అంతర్జాతీయ మార్కెట్లో పెట్రోలియం ఉత్పత్తుల ధర చాలా రెట్లు పెరిగి సరఫరా గొలుసు దెబ్బతింది. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ముందు జాగ్రత్త చర్యగా, చమురు కంపెనీలు ప్రస్తుత స్టాక్‌లో దేశీయ సిలిండర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించాయి. ఇంతలో, హోటళ్ళు, పరిశ్రమలకు ఉపయోగించే వాణిజ్య సిలిండర్ల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేశారు. చెన్నైలోని అనేక ప్రాంతాల్లో వంట గ్యాస్ లేకపోవడంతో రెస్టారెంట్లు మూతపడ్డాయి. తెరిచి ఉన్న కొన్ని రెస్టారెంట్లలో కూడా, మెనూలోని అనేక ప్రధాన వంటకాలను తొలగించారు. సిలిండర్ల కొరతను భర్తీ చేయడానికి ప్రజలు ఇప్పుడు ఎలక్ట్రిక్ స్టవ్‌లు, కట్టెల స్టవ్‌లను కొనుగోలు చేయడానికి పోటీ పడుతున్నారు. ఇదిలావుంటే, సిలిండర్ కొరత కారణంగా పెట్రోల్, డీజిల్ సరఫరా కూడా ప్రభావితం కావచ్చని పుకార్లు దావానలంలా వ్యాపిస్తున్నాయి. దీని కారణంగా, బుధవారం (మార్చి 12) రాత్రి నుండి తమిళనాడు రాజధాని చెన్నైతో సహా రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ పంపుల వద్ద వాహనదారులు పొడవైన క్యూలలో వేచి ఉన్నారు. కొంతమంది తమ రోజువారీ అవసరాలకు ఉపయోగించే వాహనాలకు పెట్రోల్ నింపడమే కాకుండా, నీటి డబ్బాలు, బకెట్లలో ఇంధనం సేకరించడం కనిపించింది.

# మీలో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా?

## సమస్యను ఎలా గుర్తించాలో తెలియజేస్తున్న నిపుణులు!

ఫ్యాటీ లివర్ సమస్య మద్యం తాగేవారికి మాత్రమే వస్తుందని చాలామంది అనుకుంటారు. కానీ, ఆల్కహాల్ తీసుకోని వారికి కూడా ఈ సమస్య వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. శరీరంలో రక్తాన్ని శుద్ధి చేయడం, వ్యర్థాలను బయటకు పంపడం, ఆహారాన్ని శక్తిగా మార్చడం వంటి పనులను చేసే లివం కు, ఈ వ్యాధి వస్తే చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో ఫ్యాటీ లివర్ వ్యాధిని సూచించే హెచ్చరిక సంకేతాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం! ప్రస్తుతం నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనేది చాలా సాధారణ సమస్యగా మారింది. మద్యం తీసుకొని వారిలో కూడా కాలేయంలో అదనపు కొవ్వు పేరుకుపోవడాన్ని చీూఖీూణ పిలుస్తారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్యను ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. ఎందుకంటే, ఇది మొదట్లో ఎలాంటి లక్షణాలు లేకుండా నెమ్మదిగా అభివృద్ధి చెందుతుందని హెచ్చరిస్తున్నారు. కానీ, చికిత్స తీసుకోకపోతే, ఇది కాలేయ సిర్రోసిస్ కు దారితీస్తుందని పేర్కొంటున్నారు. సాధారణంగా, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనేది కొన్ని లేదా అసలు లక్షణాలే లేని నిశ్శబ్ద వ్యాధి అని పేర్కొంది. ఊబకాయం, మెటబాలిక్ సిండ్రోమ్, టైప్ 2 డయాబెటిస్‌తో సహా కొన్ని ఆరోగ్య పరిస్థితులు, వ్యాధులు ఉన్నవారికి చీూఖీూణ వచ్చే అవకాశం ఉందని తెలిపింది. నిరంతర అలసట : తీవ్రమైన అలసట లేదా బలహీనత అనేది ఫ్యాటీ లివర్ వ్యాధి సంకేతమని ఎశ్రీవజవశ్రీఖఅఎఎశ్రీఅఅఅఎ పేర్కొంది. తగినంత విశ్రాంతి తీసుకున్నప్పటికీ అలసట తగ్గదంటున్నారు. కాలేయం విషతుల్యాలను తొలగించడం, శక్తిని ఉత్పత్తి చేయడం వంటివి సక్రమంగా నిర్వహించలేకపోవడం వల్ల అలసటగా అనిపిస్తుందని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో మీకు ఎలాంటి కారణం లేకుండా నిరంతరం నీరసం అనిపిస్తుంటే ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు. "కడుపుబ్బరం, అజీర్తి"తో బాధపడుతున్నారా? - 'ఇవి' సహజసిద్ధంగా పనిచేస్తాయంటున్న నిపుణులు పొత్తికడుపులో నొప్పిగా : పొత్తికడుపు కుడివైపు పైభాగంలో నొప్పి లేదా అసౌకర్యం కలగడం కూడా హెచ్చరిక సంకేతమంటున్నారు నిపుణులు. కాలేయం సరిగ్గా ఇక్కడే ఉంటుంది కాబట్టి, అక్కడ మొద్దుబారినట్లు లేదా భారంగా అనిపిస్తుందని చెబుతున్నారు. దీనిని చాలామంది జీర్ణక్రియ సమస్యలు లేదా కండరాల నొప్పిగా భావిస్తారట. ఈ క్రమంలో కాలేయంలో పేరుకుపోయిన కొవ్వు వల్ల వాపు వచ్చి, కణజాలం దెబ్బతినడం కారణంగా ఈ నొప్పి వస్తుందని పేర్కొంటున్నారు. కారణం లేకుండా బరువు తగ్గడం : వ్యాయామం లేదా డైటింగ్ చేయకుండానే బరువు తగ్గడం ఆందోళకరమైన విషయం. ఈ క్రమంలో కాలేయం దెబ్బతినడం వల్ల శరీరంలోని జీవక్రియ, ఆకలి మందగించడం దీనికి ప్రధాన కారణమంటున్నారు నిపుణులు. అలసట లేదా కడుపు నొప్పితో వల్ల బరువు తగ్గుతుంటే, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ని సంప్రదించడం చాలా అవసరమని చెబుతున్నారు. పెరిగిన లివర్ ఎంజైములు : నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలూ కనిపించవని నిపుణులు చెబుతున్నారు. అయితే, కొన్ని నిర్దిష్ట రక్త పరీక్షల ద్వారా కాలేయ ఎంజైమ్స్ పెరిగినట్లు గుర్తించవచ్చని అంటున్నారు. కాలేయంలో వాపు లేదా కణజాలం దెబ్బతినడం వల్ల వీటి స్థాయిలు పెరుగుతాయని తెలియజేస్తున్నారు. సిర్రోసిస్ : చీూఖీూణ ఉన్నవారిలో 7 నుంచి 30 శాతం మంది కాలేయంలో వాపు కలిగి ఉంటారని, దీనివల్ల కాలేయం దెబ్బతింటుందని పేర్కొంది. అయితే, తీవ్రమైన లేదా దీర్ఘకాలిక నష్టం సాధారణ కాలేయ ఫైబ్రోసిస్ కు దారితీస్తుందని తెలిపింది. ఫలితంగా సిర్రోసిస్ ఏర్పడుతుందని, దీని వల్ల కాలేయం సరిగ్గా పనిచేయడం ఆగిపోతుందని చెబుతుంది. ఫైబ్రోసిస్ కాలేయాన్ని ఎక్కువగా ప్రభావితం చేసే కొద్దీ అలసట, బలహీనత, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, వికారం, వాపు (ఎడెమా), చర్మం, కామెర్లు లాంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొంది. ఈ కమంలో ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్యను సకాలంలో చికిత్స తీసుకోకపోతే, ఇది ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# 'భారత్?లో ఆడాల్సిందే లేదంటే పాయింట్లు పోతాయ్ణ బంగ్లాదేశ్ కు వార్నింగ్!

### బంగ్లాదేశ్? అభ్యర్థనను తిరస్కరించిన అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్- ఇండియాలో మ్యాచ్?లు ఆడాల్సిందేనని వెల్లడి- లేదంటే పాయింట్లు కోల్పోతారని హెచ్చరిక

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. టీ20 వరల్డ్?కప్?లో తమ మ్యాచ్?లు భారత్? నుంచి శ్రీలంకకు షిఫ్ట్ చేయాలన్న అభ్యర్థనను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తిరస్కరించినట్లు తెలిసింది. ఈ మేరకు మంగళవారం బీసీబీకి ఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం. షెడ్యూల్? ప్రకారమే భారత్?లో వరల్డ్?కప్? మ్యాచ్?లు ఆడాలని, లేదంటే పాయింట్లు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. అయితే ఇటీవల భారత్- బంగ్లాదేశ్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. భద్రతాపరమైన కారణాలు చూపిస్తూ, తమ జట్టు, భారత్?లో ఆడాల్సిన వరల్డ్?కప్ మ్యాచ్?లను శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి లేఖ రాసింది. అయితే ఆ అభ్యర్థననే ఐసీసీ తాజాగా తిరస్కరించినట్లు తెలిసింది.

### ఐసీసీకి ట్విస్ట్ లెటర్

వచ్చే నెలలో భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా జరగనున్న టీ20 ప్రపంచకప్?లో బంగ్లాదేశ్ తమ గ్రూప్ దశ మ్యాచ్?లన్నీ భారత్?లోనే ఆడాల్సి ఉంది. అయితే ఇటీవల బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్?ను బీసీసీఐ ఆదేశాల మేరకు రీసెంట్?గా కేకేఆర్ జట్టు నుంచి వదిలేయండతో ఇరు దేశాల మధ్య వివాదం ముదిరింది. ఎలాంటి వివరణ లేకుండా తమ దేశ ఆటగాడు ముస్తాఫిజుర్?ను ఐపీఎల్? నుంచి తప్పించడంతో బంగ్లా ఈ నిర్ణయం తీసుకుంది. తమ క్రికెట్ జట్టును భారత్?కు పంపబోమని బంగ్లా క్రికెట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది.

### వివాదాల వేళ స్క్వాడ్ అనౌన్స్?మెంట్

ఈ వివాదాల మధ్యే బంగ్లాదేశ్ ప్రపంచకప్?నకు తమ జట్టును ప్రకటించింది. 15 మందితో కూడిన బృందం పొట్టి కప్పు టోర్నీలో పాల్గొననున్నట్లు ప్రకటన చేసింది. ఈ జట్టుకు లిట్టన్? దాస్_ఫ్టెన్?గా వ్యవహరించనున్నాడు. ఇందులో ముస్తాఫిజుర్ రహమాన్? కూడా చోటు దక్కించుకున్నాడు.

### భారత ప్రజెంటేటర్? తొలగింపు- నిజమెంత?

ప్రస్తుతం బంగ్లాలో దేశవాళీ టోర్నీ బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ కొనసాగుతోంది. ఈ లీగ్?లో భారత్‌కు చెందిన రిధిమా పాఠక్ ప్రెజెంటర్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే భారత్- బంగ్లాదేశ్ వివాదాల నేపథ్యంలో రిధిమాను కామెంటరీ ప్యానెల్ నుంచి తొలగించారని వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై రిధిమా స్వయంగా క్లారిటీ ఇచ్చారు. తనను తొలగించారని వస్తున్న వార్తలన్నీ అవాస్తవానేనని అన్నారు. ఇరు దేశాల మధ్య ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో తానే స్వయంగా ప్యానెల్? నుంచి తప్పుకున్నట్లు క్లారిటీ ఇచ్చారు. 'బంగ్లా ప్రీమియర్ లీగ్ నుంచి నన్ను తొలగించారు అనే ప్రచారం జరుగుతోంది. అయితే అందులో ఎలాంటి నిజం లేదు. బీపీఎల్ నుంచి వైదొలగాలని నేనే వ్యక్తిగతంగా నిర్ణయం తీసుకున్నాను. నాకు దేశమే ముఖ్యం. తర్వాతే ఇంకేదైనా. నిజాయతీ, గౌరవం, అభిరుచితో కొన్ని సంవత్సరాలుగా క్రికెట్‌కు సేవ చేసే అవకాశం నాకు లభించింది. దాన్ని మాత్రం కొనసాగిస్తాను. నాకు మద్దతుగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు' అని రిధిమా సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

### వరల్డ్?కప్?నకు బంగ్లాదేశ్ జట్టు

లిట్టన్ కుమార్ దాస్_(ఫ్టెన్), మహ్మద్ సైఫ్ హసన్ (వైస్_ఫ్టెన్), తాంజిద్ హసన్, మహ్మద్ పర్వేజ్ హొస్సేన్ ఎమోన్, తౌహిద్ హృదయ్, షమీమ్ హొస్సేన్, క్వాజీ నూరుల్ హసన్ సోహన్, షేక్ మెహిదీ హసన్, రిషాద్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రహమాన్, తాంజిమ్ హసన్ షకీబ్, తస్కిన్ అహ్మద్, ఎమ్?డీ సైఫుద్దీన్, షరీఫుల్ ఇస్లాం

# జోన్ జీరో ఫిట్‌నెస్ వ్యాయామాల్లో కొత్త ట్రెండ్! బెనిఫిట్స్ ఇవే..

### హెల్త్ అండ్ ఫిట్‌నెస్ కోసం ఏం చేయాలోనని ఆలోచిస్తున్నారా? డోంట్ వర్రీ.. 'జోన్ జీరో ట్రెండ్ణ ఫాలో అయిపోండి. దీని కోసం మీరు గ్రౌండ్‌కో, జిమ్‌కో వెళ్లాల్సిన అవసరం లేదు.

#### జోన్ జీరో ఫిట్‌నెస్.. వ్యాయామాల్లో కొత్త ట్రెండ్! బెనిఫిట్స్ ఇవే..

ఉరుకులూ పరుగుల జీవితంలో మీకు వ్యాయామం చేసే సమయం ఉండటం లేదా? హెల్త్ అండ్ ఫిట్‌నెస్ కోసం ఏం చేయాలోనని ఆలోచిస్తున్నారా? డోంట్ వర్రీ.. 'జోన్ జీరో ట్రెండ్ణ ఫాలో అయిపోండి. ప్రస్తుతం చాలామంది దీనిని అనుసరిస్తున్నారు. విషయం ఏమిటంటే ఈ తరహా వ్యాయామం కోసం మీరు గ్రౌండ్‌కో, జిమ్‌కో వెళ్లాల్సిన అవసరం లేదు. వందల మీటర్లు పరుగెత్తాల్సిన అవసరం కూడా లేదు. జస్ట్ నిలబడటం, స్ట్రెచింగ్ చేయడం, సాధారణ కదలికల ద్వారానే అవసరమైన వ్యాయామం పూర్తి చేయడం ఇందులో భాగం. అంటే ఇది సాధారణ వ్యాయామంలా కాకుండా తక్కువ ఇంటెన్సిటీ యాక్టివిటీస్‌పై ఆధారపడుతుంది. ఇది గరిష్ట హార్ట్ రేట్‌లో 50% లేదా అంతకంటే తక్కువ స్థాయిలో ఉండే శారీరక కదలికలకు దోహదం చేస్తూ, శరీరానికి చెమటలు పట్టకుండానే ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందని నిపుణులు అంటున్నారు.

కదలికలే ప్రధానం!

జోన్ జీరో వ్యాయామం అంటే వాకింగ్ కంటే కూడా తక్కువ స్థాయిలో ఉండే జోన్ అని చెప్పవచ్చు. ఇది రోజువారీ సాధారణ కదలికలను ప్రోత్సహిస్తుంది. ఎక్కువ శ్రమ పడకుండా, ఇంటెన్స్ ఫీలింగ్ లేకుండా ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రోజువారీ రొటీన్‌లో భాగంగా సులభంగా చేర్చుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ఉదాహరణకు సాధారణ నడక లేదా (స్ట్రోలింగ్(రాఅస్త్రష్ట్ర ఖశ్రీఎఅఅస్త్ర శీతీ రతీశీశ్రీశ్రీఅఅస్త్ర), వాకిట్లోనే వాకింగ్ చేయడం, షాపింగ్‌కి నడుచుకుంటూ వెళ్లిరావడం, బట్టలు ఉతకడం, ఇండ్లు సర్దడం, తుడవడం, చెట్లకు నీళ్లు పట్టడం, స్ట్రెచింగ్, లాండ్రీ చేస్తున్నప్పుడు స్క్వాట్స్ వంటి లైట్ యాక్టివిటీలన్నీ జోన్ జీరో కిందికే వస్తాయి. ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి సహాయపడతాయి. వృద్ధులు, కండరాల బలహీనత కలిగినవారు కూడా జోన్ జీరో వ్యాయామాలు చేయడం చాలా సులభం.

### ప్రయోజనాలు

జోన్ జీరో ట్రెండ్ ఫాలో అవడంవల్ల శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపరుడుతుంది. ఒత్తిడి, ఆందోళనలు తగ్గుతాయి. అంతేకాకుండా ఈ వ్యాయామాలు బ్లడ్ షుగర్‌ను రెగ్యులేట్ చేసి,

# 'మిత్రమా, ముంబయి, దిల్లీ నుంచి వస్తేనే టీమ్ఇండియాలో ఛాన్స్- ఉతప్ప సెన్సేషనల్ కామెంట్స్

### భారత్- న్యూజిలాండ్ వన్డే సిరీస్- జట్టులో రుతురాజ్? గైక్వాడ్?కు చోటు దక్కకపోవడంపై ఉతప్ప సంచనల వ్యాఖ్యలు



టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప సంచలన వ్యాఖ్యలు చేశాడు. భారత జట్టులో ముంబయి, దిల్లీ, పంజాబ్ నేపథ్యం ఉన్న క్రికెటర్లకే సుస్థిర స్థానం ఉంటుందని అన్నాడు. ఈ మేరకు తన యూట్యూబ్ ఛానల్ వేదికగా వ్యాఖ్యానించాడు. ఈ నెలలో న్యూజిలాండ్?తో జరగనున్న వన్డే సిరీస్?కు భారత జట్టును ఇటీవల బీసీసీఐ ప్రకటించింది. ఈ జట్టులో యంగ్ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్?కు చోటు దక్కలేదు. దీంతో సెలక్టర్లపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా దీనిపై ఉతప్ప కూడా స్పందించాడు. గతేడాది డిసెంబర్?లో సౌతాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్? రెండో మ్యాచ్?లో రుతురాజ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. దీంతో అతడికి న్యూజిలాండ్? సిరీస్?లోనూ చోటు ఖాయమని అనుకున్నారంతా. కానీ, సెలక్టర్లు రుతురాజ్?ను కివీస్ సిరీస్?కు ఎంపిక చేయకపోవడం గమనార్హం. దీంతో సెలక్టర్లు తీసుకున్న ఈ నిర్ణయం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని ఉతప్ప వాపోయాడు. 'మిత్రమా, ఇది జీర్ణించుకోవడం చాలా కష్టం. అయినప్పటికీ హార్డ్ వర్క్‌చేయడం కొనసాగించాలి. భారత క్రికెట్‌లో ఉన్న సవాళ్లలో ఇది కూడా ఒకటి. ముఖ్యంగా ముంబయి, దిల్లీ, పంజాబ్ వంటి ప్రధాన క్రికెట్ కేంద్రాల నుంచి రాకపోతే, టీమ్ఇండియాలో తమ స్థానం సుస్థిరం చేసుకోవడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది. కానీ నిరుత్సాహ పడవద్దు. ఇంకా కఠినంగా శ్రమిస్తూ ముందుగు సాగిపోవాలి' అని రాబిన్ ఉతప్ప అన్నాడు. ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. దీనిపై ఒక్కొక్కరు ఒక్కోలా స్పందిస్తున్నారు. అయితే రుతురాజ్ 2022లో వన్డే ఫార్మాట్లో అరంగేట్రం చేశాడు. గడిచిన మూడేళ్లలో అతడు 9 వన్డేల్లోనే ఆడాడు. ఇందులో 8 ఇన్నింగ్స్?ల్లో బరిలోకి దిగాడు. 28.50 యావరేజ్‌తో 228 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ ఉన్నాయి. అత్యధిక స్కోర్ 105 పరుగులు. అదీనూ ఇటీవల సౌతాఫ్రికా సిరీస్?లో నమోదు చేశాడు. ఈ సిరీస్?లో తొలి వన్డేలో 8 పరుగులు చేసిన రుతురాజ్, కానీ రెండో మ్యాచ్?లో శతకంతో అదరగొట్టాడు. ఇక మూడో వన్డేలో అతడికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కాగా, న్యూజిలాండ్ జట్టు ఈనెల 11 నుంచి భారత్‌లో పర్యటించనుంది. ఈ టూర్?లో కివీస్ ఆతిథ్య భారత్?తో 3 వన్డేలు, 5 టీ20లు ఆడాల్సి ఉంది. ఈ వన్డే సిరీస్?కు భారత్ జట్టును బీసీసీఐ ఇటీవల ప్రకటించింది. శుభ్?మన్ గిల్ నాయకత్వంలో ఈ సిరీస్?లో భారత్ బరిలోకి దిగనుంది. శ్రేయస్ అయ్యర్ తిరిగి వన్డే జట్టులోకి వచ్చాడు. అయితే ఈ సిరీస్ ప్రారంభం అయ్యే నాటికి అతడు పూర్తి ఫిట్?నెస్ సాధిస్తేనే బరిలోకి దిగుతాడు. అయితే వచ్చే నెలలో టీ20 వరల్డ్?కప్ ఉన్న నేపథ్యంలో ఆల్?రౌండర్ హార్దిక్ పాండ్య, జస్ప్రీత్ బుమ్రాకు ఈ సిరీస్?కు విశ్రాంతినిచ్చారు. భారత్- న్యూజిలాండ్ వన్డే సిరీస్ షెడ్యూల్ మొదటి వన్డే - జనవరి 11 - వడోదర రెండో వన్డే - జనవరి 14 - రాజ్?కోట్ మూడో వన్డే - జనవరి 18 - ఇండోర్ భారత్ వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్_(ఫ్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ (వైట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (వైస్_ఫ్టెన్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, రిషబ్ పంత్ (వైట్ కీపర్), నితీశ్ కుమార్, అర్షదీప్ సింగ్, యశస్వీ జైస్వాల్

# పప్పుధాన్యాలతో డయాబెటిస్ నియంత్రణలో ఉంటుందా అధ్యయనాలు ఏం చెబుతున్నాయంటే?

### - ఇవి రోజూ తింటే మంచిదంటున్న నిపుణులు! - పప్పుల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుందని సూచన





పెసర్లు, శనగలు, కందులు, బఠానీలు.. పప్పులు ఏవైనా సరే రుచిగానే ఉంటాయి. రుచిలో మాత్రమే కాకుండా, పోషకాల్లోనూ ముందుంటాయి. ప్రొటీన్ దండిగా ఉండే పప్పులతో కండ పుష్టి కూడా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, డయాబెటిస్ నిర్వహణలో కూడా పప్పులు, తృణధాన్యాలు కీలక పాత్ర పోషిస్తాయంటున్నారు. శరీరానికి అవసరమైన ప్రోటీన్‌ను అందించడమే కాకుండా, వీటిలో పీచు పదార్థం పుష్కలంగా ఉంటుందని చెబుతున్నారు. శరీరంలోని కొవ్వును, కేలరీలను తగ్గించడంలో పీచు సహాయపడుతుందని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో ఎలాంటి పప్పుధాన్యాలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం! శరీరంలో తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి కానప్పుడు లేదా ఉన్న ఇన్సులిన్‌ను శరీరం సరిగ్గా ఉపయోగించుకోలేనప్పుడు రక్తంలో చక్కర స్థాయిలు పెరుగుతాయి. దీన్నే షుగర్ జబ్బు అంటారు. ఇది పెరిగితే గుండె జబ్బులు, మూత్రపిండాల సమస్యలు మొదలు.. దృష్టి లోపం, ఊబకాయం వరకు ఎన్నో సమస్యలు చుట్టు ముడతాయి. పప్పుధాన్యాలు ఆహారంలో భాగం తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ త్వరగా కలవకుండా ఉంటుందని, తద్వారా షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయని తెలియజేస్తున్నారు. అలాగే, వీటిలో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు. అన్నీ మర్చిపోతున్నారా?ప్రతీది గుర్తుపెట్టుకోవాలంటే నిపుణుల సలహాలివే! డయాబెటిస్ పేషెంట్స్?కి కలిగే ప్రయోజనం : భారతీయ ఆహారంలో పప్పులు ఒక ముఖ్యమైన భాగం. వీటిలో కార్బోహైడ్రేట్లు ఉన్నప్పటికీ, గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల రక్తంలో చక్కర స్థాయిలను ఒక్కసారిగా పెంచవని అంటున్నారు నిపుణులు. వీటిలో ఉండే ప్రొటీన్, ఫైబర్ చక్కర నిదానంగా విడుదలయ్యేలా చేస్తాయని, ఇది గ్లైసెమిక్ నియంత్రణకు మేలు చేస్తుందని చెబుతున్నారు. మాంసాహారం తీసుకోని వారికి ప్రొటీన్ లభించడానికి పప్పులు ఉత్తమ మార్గమని సూచిస్తున్నారు. పప్పుధాన్యాలలోని కార్బోహైడ్రేట్లు రక్తంలో గ్లూకోజ్‌గా మెల్లగా మారుతాయని ఎఖఐఎవీవం.శీతీస్త్ర.ఐన అధ్యయనం పేర్కొంది. అందువల్ల గ్లూకోజ్ స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయని తెలిపింది.

### ఏ పప్పులు మేలు చేస్తాయి? :

ఈ రోజుల్లో అధిక బరువు, మధుమేహాన్ని అదుపు చేయడమే పెద్ద సవాలుగా మారింది. గ్లైసెమిక్ ఇండెక్స్ 55 కంటే తక్కువగా సూచించే ధాన్యాలను తీసుకుంటే బరువుతోపాటు డయాబెటిస్ కూడా అదుపులోకి వస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. పప్పుధాన్యాలు ఇన్సులిన్ నిరోధకత, టైప్ 2 డయాబెటిస్, సంబంధిత సమస్యలను నివారించగలవని అధ్యయనం పేర్కొంది. డయాబెటిస్ ఉన్నవారికి ఏ పప్పులు మేలు చేస్తాయి? శనగ పప్పు దీని కేవలం 8 మాత్రమే. ఇందులో ప్రొటీన్లు, ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటాయంటున్నారు నిపుణులు. ఇవి కొత్త కణాల ఉత్పత్తికి సహాయపడతాయని తెలియజేస్తున్నారు. రాజ్మా ఇవి చర్మం, కళ్ల ఆరోగ్యానికి మంచివని చెబుతున్నారు. ఇవి బీపీని నియంత్రణలో ఉంచడానికి కూడా సహాయపడతాయని పేర్కొంటున్నారు. పెసర పప్పు ఇది అత్యంత ఆరోగ్యకరమైన పప్పులలో ఒకటి. గర్భిణులు, వృద్ధులు, ఎదుగుతున్న పిల్లలకు ఇది చాలా మంచిదంటున్నారు . ఇందులో ప్రొటీన్లు, ఐరన్, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయని సూచిస్తున్నారు. శనగలు ఇవి రుచికరమైనవి. వీటిని స్నాక్స్‌గా కూడా తీసుకోవచ్చు. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల ఎక్కువ సేపు ఆకలి వేయకుండా చూస్తాయంటున్నారు. వీటి గ్లైసెమిక్ ఇండెక్స్ 42 ఉంటుందని అధ్యయనం పేర్కొంది. ఇవి కూడా బార్లీ మధ్యలో ఉంటుంది. పీచు పదార్థం అధికంగా ఉండటం వల్ల నెమ్మదిగా జీర్ణం అవుతాయని నిపుణులు చెబుతున్నారు. గట్? హెల్త్?ని ఆరోగ్యంగా ఉంచుతూ అధిక బరువుని అదుపు చేస్తాయని చెబుతున్నారు.కొర్రలు వీటిని ఆయుర్వేదంలో శ్రీధాన్యాలుగా పిలుస్తారు. కొర్రల్లో 30-35 మాత్రమే. టైప్ 2 డయాబెటిస్?ని అదుపు చేసేందుకు ఇవి చక్కగా దోహదపడతాయని పేర్కొంటున్నారు. ఫైబర్, ఐరన్?తో పాటు కాల్షియం అందిస్తాయని తెలియజేస్తున్నారు. బ్రౌన్ టాప్(అండు కొర్రలు) మిల్లెట్?లో గ్లైసెమిక్ 20 మాత్రమే. వీటిల్లో అనేక మైక్రోన్యూట్రియెంట్లు ఉంటాయని, నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తాయని తెలియజేస్తున్నారు. గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయని పేర్కొంటున్నారు. సామలు ఇవి అనేక పోషకాలను అందిస్తాయి. 50-52 మాత్రమే ఉండే గ్లూకోజ్ గ్రాహకాలను అదుపు చేస్తాయని చెబుతున్నారు. మెగ్నీషియం, ఐరన్, విటమిన్ బి వంటి వాటిని అందిస్తాయంటున్నారు. అంతేకాదు, జీర్ణక్రియను మెరుగ్గా ఉంచడంతో పాటు బరువుని తగ్గిస్తాయని వివరిస్తున్నారు. ఊదలు 41-50 వరకూ ఉంటుంది. వీటిల్లో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ ఉంటాయని చెబుతున్నారు. పూర్తి ఆరోగ్యాన్ని సమకూర్చడంతోపాటు మధుమేహాన్ని అదుపు చేస్తాయని తెలియజేస్తున్నారు. ఎమ్మెర్ గోధుమ (ఖప్లీ గోధుమ) 40-45 సూచిస్తుంది. మధ్యాహ్నం భోజనానికి వీటితో చేసిన రొట్టెలను తీసుకుంటే బరువు, షుగర్ అదుపులో ఉంటుందని చెబుతున్నారు. ఇతర ధాన్యాల పిండితో కలిపి కూడా దీన్ని ఉపయోగించొచ్చని సలహా ఇస్తున్నారు.బక్వీట్ (కుట్టుగోధుమ) 45-51. పీచు పదార్థం అధికంగా ఉంటుందట. రక్త ప్రసరణను వేగవంతం చేస్తాయని, నెమ్మదిగా జీర్ణమవుతాయని తెలియజేస్తున్నారు. మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి అందుతాయని పేర్కొంటున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# అన్నీ మర్చిపోతున్నారా? - ప్రతీది గుర్తుపెట్టుకోవాలంటే నిపుణుల సలహాలివే!

### సరైన జీవన శైలి అలవర్చుకోవాలి - కొన్ని అలవాట్లతో మతిమరుపు తీవ్రత తగ్గిపోతుందట!



'స్కూల్లో విన్న పాఠాలు ఇంటికొచ్చేలోపు మర్చిపోతారు. ఓ చోట పెట్టిన ఫోన్, ఇల్లాంతా వెతికినా ఎక్కడ పెట్టారో ఓ పట్టాన గుర్తుకురాదు. ఏమైనా తీసుకురావాలా అంటూ ఇంట్లో అడుగుతారు. తీరా మార్కెట్?కు వెళ్లాక చెప్పింది మర్చిపోయి మళ్లీ ఫోన్ చేసి అడుగుతారు'. ఇలాంటి అనుభవాలు చాలామందికి తరచూ ఎదురయ్యేవే. ఉన్నట్టుండి మెదడు మొద్దుబారటం, మనుషుల పేర్లు, ఉన్నట్టుండి వస్తువులు మరచిపోవటం చూస్తూనే ఉంటాం. ఈ పరిస్థితికి వయసుతో సంబంధం లేదు. చిన్న,పెద్ద అనే తేడా లేకుండా అందరిలోను కనిపిస్తూనే ఉంటుంది. దీంతో చాలామంది అప్పుడే మతిమరుపు వచ్చేసిందా? డిమెన్షియా, అల్జీమర్స్ దాడి చేస్తున్నాయా? అని కలవరపడుతుంటారు. ఇలాంటి పరిస్థితిలో మెదడు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం! అప్పుడప్పుడూ మరచిపోవటానికి ఒత్తిడి, విశ్రాంతి కొరవడటం, నిద్రలేమి, మద్యం తాగటం వంటివి దారితీస్తుంటాయంటున్నారు నిపుణులు. అకస్మాత్తుగా, ఏదైనా కడుపు నిండా తిన్న తర్వాత రక్తసరఫరా మెదడు నుంచి జీర్ణాశయానికి మళ్లటంతోనూ ఇలా జరగొచ్చు. ముఖ్యంగా, దగ్గు మందులు, అలర్జీ తగ్గించేవి, కండరాలను వదులు చేసేవి, కొన్ని రకాల నొప్పి మాత్రల వంటివీ మరపు తెచ్చిపెట్టొచ్చట. ఇంకా హార్మోన్ల మార్పులు. శరీరంలోని దాదాపు అన్ని అవయవాలు, ముఖ్యంగా మెదడు సమర్థంగా పనిచేయటానికి థైరాయిడ్ హార్మోన్లు ముఖ్యం. వీటి లోపం అల్జీమర్స్ తెచ్చిపెట్టొచ్చు. థైరాయిడ్ గ్రంథి సరిగా పనిచేయకపోతే బరువు పెరగటం, మలబద్ధకం, నిస్సత్తువ, చర్మం పొడిబారటం వంటి లక్షణాలూ కనిపిస్తాయి. మహిళల్లో నెలసరి నిలిచినప్పుడు, గర్భం ధరించినప్పుడు ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్ల మధ్య సమతుల్యత లోపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో కొద్ది నెలల పాటు మతిమరుపుతో ఇబ్బంది పడుతుంటారు. ఇది తాత్కాలికంగా ఉంటుంది. కొద్ది రోజులకు అదే కుదురుకుంటుంది. విటమిన్ 'ఇ' లోపంతో ఆరోగ్య సమస్యలు ఎలా ఉంటాయో తెలుసా? - ఈ జాగ్రత్తలు పాటిస్తే మంచిదంటున్న నిపుణులు! ఆయా సందర్భాలు, ఘటనలను నిశితంగా పరిశీలిస్తే తాత్కాలిక మతిమరుపు ఎందుకొచ్చిందనేది చాలామంది తమకు తామే గుర్తించగలరు. తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనవటం, జబ్బులు రావటం, తలకు దెబ్బలు తగలటం, ఎక్కువగా మద్యం సేవించడం వంటివి దీనికి దారితీస్తున్నట్టు ఝఎశీఎశ్రీఅఅఅఎ అధ్యయనం పేర్కొంది. ఇలా మతిమరుపు లక్షణాలు విడవకుండా వేధిస్తున్నా వెంటనే కంగారు పడాల్సిన పనిలేదంటున్నారు నిపుణులు. అల్జీమర్స్, డిమెన్షియా, మానసిక సమస్యేమో అని చింతించటానికి బదులు ముందుగా కొన్ని పరీక్షలు చేయించుకోవటం మంచిదట. రక్తంలో విటమిన్ బి, థైరాయిడ్, ఐరన్ వంటి పరీక్షలు చేయించుకోవాలి. లక్షణాలు తీవ్రమవుతున్నా లేదా ఎక్కువవుతున్నా మెదడు సీటీ స్కాన్, ఎంఆర్ఐ పరీక్షలు అవసరమవుతాయి.

### డిమెన్షియా హెచ్చరిస్తుంది :

తీవ్ర మతిమరపును తెచ్చిపెట్టే డిమెన్షియా(ణవఎవఅఖ) తీరే వేరు. ఇది కొన్ని ముందస్తు హెచ్చరిక సంకేతాలు ఇస్తుంటుంది. మామూలుగా ఇందులో మతిమరపు తీవ్రంగా ఉంటుంది. ముఖ్యంగా, ఇటీవలి సంఘటనలను మర్చిపోతామని ఔశీతీశ్రీ ఎఖశ్రీష్ట్ర రాతీస్త్రుఖఅఅఓఖఅశీఅ (ఔనూ) అధ్యయనం పేర్కొంది. దీర్ఘకాలిక ప్రణాళికలు వేసుకోలేకపోవటం, అంచెలంచెలుగా ఆలోచించి తేలికగా పరిష్కరించగల సమస్యల విషయంలోనూ ఇబ్బంది పడటం కనిపిస్తుంటాయంటున్నారు నిపుణులు. రోజూ చేసే, తెలిసిన పనులు కూడా చేయటానికీ ఇబ్బంది పడతామట. టైం, తేదిలు గుర్తించటంలోనూ తికమక పడుతుంటారు. కొంతమంది ఇంట్లో వారితో కూడా కలవటానికీ వెనకాడటం చూస్తుంటాం. దిగులు, నిరాశ, ఆందోళన, చిరాకు, కోపం వంటివీ తలెత్తొచ్చు. ఇలాంటి లక్షణాలను చాలా వరకూ కుటుంబ సభ్యులే గుర్తుపడుతుంటారు. ఇలాంటివి గమనిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించటం మేలు. మతిమరపు రావటానికి సరిదిద్దుకోదగిన కారణం ఉన్నట్టు తేలితే తగు చికిత్స తీసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.

### మెదడు ఆరోగ్యంపై దృష్టి :

వయసు మీద పడుతున్నకొద్దీ కొంత జ్ఞాపక శక్తి తగ్గటం, ఎంతో కొంత మతిమరపు రావడం సర్వసాధారణం. కాబట్టి, మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం తప్పనిసరంటున్నారు నిపుణులు. డయాబెటిస్, హైబీపీ, అధిక కొలెస్ట్రాల్ వంటివి అదుపులో ఉంచుకోవాలి. రోజూ తాజా పండ్లు, కూరగాయలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారం తినాలి. విటమిన్ డి, క్యాల్షియం లోపం ఉంటే భర్తీ చేసుకోవాలి. వయసు పెరుగుతున్న కొద్దీ బి విటమిన్లను సంగ్రహించుకునే శక్తి తక్కువగా ఉంటుంది. ఎందుకంటే, మెట్‌ఫార్మిన్ వంటి మందులతోనూ ఇలా జరగొచ్చు. కాబట్టి, విటమిన్ బి ఎక్కువగా ఉండే ఆహారం, సప్లిమెంట్స్ తీసుకోవాలి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాల వల్ల మంచి ఫలితం ఉంటుంది. రోజుకు కనీసం అరగంట పాటు వ్యాయామం, శారీరక శ్రమ చేయాలి. దీంతో మెదడుకు తగినంత రక్తం సరఫరా అందడంతో పాటు కండరాల నుంచి మేలు చేసే రసాయనాలు విడుదల అవుతాయి. దీంతో మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఈ క్రమంలో రోజుకు 7 వేల అడుగుల నడిస్తే మరణ ముప్పు 47 శాతం తగ్గుతుందని లాన్సెట్ నివేదిక వెల్లడించింది. నడక వల్ల మతిమరుపు 38 శాతం, కుంగుబాటు 22 శాతం మేర తగ్గుతుందని తెలిపింది. పుస్తకాలు చదవటం, పజిల్స్ పూరించటం, నలుగురితో కలవటం, కొత్త నైపుణ్యాలను నేర్చుకోవటం వంటి పనులతో మెదడు చురుకుగా ఉంటుంది. రాత్రిపూట 7 నుంచి 8 గంటల సేపు నిద్రించాలి. దీనివల్ల మెదడుకు తగినంత విశ్రాంతి లభించి, పునరుత్తేజితమవుతుంది. మానసిక ఒత్తిడి, ఆందోళన మేధాశక్తిని గణనీయంగా దెబ్బతీస్తుంది. కాబట్టి, దీన్ని అదుపులో ఉంచుకోవాలి. మనం మార్చటానికి వీల్లేని పరిస్థితుల గురించి అదే పనిగా బాధపడటం, ఆలోచించటం మానెయ్యాలి. శ్వాస మీద ధ్యాస పెట్టి చేసే ధ్యానం, ప్రాణాయామం లాంటివి మనసు తేలిక పడటానికి సహాయపడతాయి. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com